తెలుగు దినపత్రిక
# కబురు
KABURU TELUGU DAILY
RNI APTEL/1999/00110

**అలాంటి పాత్రలు చేయడం కంటే ఆంటీగా నటించడం ఉత్తమం: నటికి సిమ్రన్ కౌంటం**

మిగతాది 8లో

ఇదండీ..కబురు..



మన పార్టీలో ఈయన ఉన్నట్టు!

సంపుటి : 23 సంచిక : 125 | సోమవారం ఏప్రిల్ 21 2025 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5



## జపాన్ లోని కితాక్యూషూ నగరంలో
# సీఎం రేవంత్ బృందానికి ఘన స్వాగతం

కబురు న్యూస్, కితాక్యూషూ ఏప్రిల్ 20:
జపాన్ లో పర్యటిస్తున్న తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం కితాక్యూషూ మేయర్ ను కలుసుకున్నారు. నగర మేయర్ కజుహిసా టకేచీ గారు తెలంగాణ బృందాన్ని అక్కడి సాంప్రదాయ రీతిలో ఘనంగా స్వాగతించారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు మరియు అధికారులకు మేయర్ స్వాగతం పలికారు. ఒకప్పుడు జపాన్‌లో అత్యంత కాలుష్యంతో ఉన్న నగరం కితక్యూషూ. గాలి, నీరు, నేల విషపూరితంగా ఉండేవి. ఇప్పుడు ఈ నగరం పర్యావరణ పరిరక్షణలో ప్రపంచానికే ఉత్తమ ఉదాహరణగా నిలిచింది.
రాష్ట్ర అభివృద్ధిలో మూసీ నది ప్రక్షాళన కీలకమని సీఎం రేవంత్‌రెడ్డి జపాన్‌లోని టోక్యోలో జరిగిన 'జపాన్ తెలుగు సమాఖ్య' సమావేశంలో చెప్పారు. గుజరాత్‌లో సబర్మతి, వారణాసిలో గంగా, ఢిల్లీలో యమునా రివర్ ఫ్రంట్‌ల స్ఫూర్తితో తెలంగాణలో మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌ను చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు. చెరువు మధ్యలో ఉన్న నిర్మాణాలను చూస్తూ ఊరుకుందామా అని ప్రశ్నించారు. వాటిని కూల్చకపోతే ప్రకృతి క్షమించదన్నారు. యూఎస్‌లో హడ్సన్, లండన్‌లో థేమ్స్, సియోల్‌లోని నదులను స్వయంగా చూసిన అనుభవాన్ని ఆయన పంచుకున్నారు. హైదరాబాద్‌ను పొల్యూషన్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దాలంటే మూసీ నదిని కాలుష్య రహితంగా మార్చాలని తెలిపారు.
హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరాలైన న్యూయార్క్, టోక్యో, లండన్‌తో పోటీపడే స్థాయికి తీసుకెళ్లాలంటే ప్రవాస తెలుగువాళ్ల సహకారం, ఆలోచనలు కీలకమని, సొంత రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం అపూర్వమైందని సీఎం రేవంత్ రెడ్డి టోక్యోలో జరిగిన 'జపాన్ తెలుగు సమాఖ్య' కార్యక్రమంలో ప్రసంగించారు.

# గిరిజనులను రెచ్చగొట్టవద్దు

కబురు న్యూస్, ఆదిలాబాద్ ఏప్రిల్ 20:
**ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి అమరవీరుల సంస్మరణ సభలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. 44 సంవత్సరాల క్రితం జరిగిన దురదృష్టకర సంఘటన అమరవీరుల గుండెల్లో చెరగని ముద్ర వేసింది. అటవీఅధికారులు సంయమనం పాటించాలంటూ.. గిరిజనులను రెచ్చగొట్టే చర్యలను మానుకోవాలని మంత్రి సీతక్క సూచించారు.**



ఏప్రిల్ 20వ తేదీ రాగానే చాలామంది ఈ సంఘటన గుర్తొచ్చి భయం తో వణికిపోతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షునిగా ఉన్న సమయంలో ఆదిలాబాద్ లో స్మృతివనం ఏర్పాటు చేస్తానన్న హామీని నెరవేర్చారన్నారు. గత ప్రభుత్వం అమరవీరులందనికి గుర్తించలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం అందరిని గుర్తించేందుక ఐటీడీఏ అధికారులతో కమిటి వేస్తామని మంత్రి సీతక్క తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు ఐసీడీఎస్.. పంచాయితీ రాజ్ శాఖల్లో ఉద్యోగాలు ఇచ్చి అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. ఐటిడిఎలు.. పోడు భూముల చట్టం..పీసా.. ఉపాధి హామీ చట్టం అమరవీరుల త్యాగాల వల్లనే వచ్చాయన్నారు..ఆదివాసీల అభివృద్ధికి కృషి చేస్తామన్న సీతక్క.. ఏజన్సీ ఏరియాల్లో గిరిజనులకు ఉద్యోగాలిచ్చే అంశాన్ని పరిశీలిస్తామన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలను మంజూరు చేస్తామని... ఇప్పపువ్వు లడ్డూలతో విద్యార్థులకు ఎనిమియా దూరం అవుతుందన్నారు. సర్వే జరగని భూములకు సర్వే చేసి.. పట్టాలిస్తామన్నారు.

## సుల్తాన్ బజార్ లో భారీగా హవాలా డబ్బు పట్టివేత



హైదరాబాద్ లో మరోసారి హవాలా డబ్బు కలకలం రేపింది. ఆదివారం (ఏప్రిల్ 20) సాయంత్రం సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హనుమాన్ టెక్డీ దగ్గర పోలీసులు వెహికల్స్ చెక్ చేస్తుండగా హవాలా డబ్బు పట్టుబడింది. బైక్ పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తుల దగ్గర భారీగా నగదు చేసుకున్నారు సుల్తాన్ బజార్ పోలీసులు. బైక్ పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను అనుమానం వచ్చి తనఖీ చేయగా.. వారిదగ్గర భారీగా నగదు దొరికింది. బ్లాక్ కవర్ లో దాచి రూ. 4.50వేల నగదును తరలిస్తుండగా సీజ్ చేశారు. ఆ నగదును ఇన్ కమ్ ట్యాక్స్ శాఖ అధికారులకు అప్పజెప్పారు సుల్తాన్ బజార్ పోలీసులు. వారినుంచి రెండు బైక్ లు , మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.



# ఉప ఎన్నికలు ఈ ఏడాదిలోనే వస్తాయి

కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 20:
ఉప ఎన్నికలు ఈ ఏడాదిలోనే వస్తాయని.. అందరూ సిద్ధంగా ఉండాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అత్తాపూర్ డివిజన్ కాంగ్రెస్ నేత వనం శ్రీరామ్‌రెడ్డి ఆయన సమక్షంలో భారాసలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు."కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వడంతో తినే కంచంలో మన్ను పోసుకున్నట్లయింది. సీఎం రేవంత్‌రెడ్డి మాటలన్నీ బోగస్.. 6 గ్యారంటీల్లో ఒక్కటి కూడా పూర్తి చేయలేదు. బస్సుల్లో ఆడవాళ్లు కొట్టుకునే పరిస్థితి వచ్చింది. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పూర్తిగా క్షీణించింది. ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలున్న కాంగ్రెస్ నేతలను హైడ్రా ముట్టుకోదు. గత ఎన్నికల్లో ఓటమి భారాస కంటే ప్రజలకే ఎక్కువ నష్టం. కేసీఆర్ మరోసారి సీఎం కావడం చారిత్రక అవసరం. రెండు జాతీయ పార్టీలు తెలంగాణకు శత్రువులే" అని కేటీఆర్ అన్నారు.



# బీజేపీ.. బీఆర్ ఎస్ లను ఎవరూ నమ్మరు
## - సీపీఐ నేత కూనంనేని

2లో

కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 20:
కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కరీంనగర్ లో పర్యటించారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీలను ఎవరు నమ్మరని స్పష్టం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దుర్మార్గమైన పాలన కొనసాగిస్తోందన్నారు. కేంద్రం తాత్కాలిక ఉపయోగాల కోసమే చేస్తుందని దీర్ఘకాలిక ప్రయోజనాల కోసమం ఎలాంటి పనులు చేపట్టలేదన్నారు. తెలంగాణలో బీజేపీ ఆటలు సాగవన్న కూనం నేని సీపీఐ ప్రజా సమస్యలపై పోరాడుతోందన్నారు. బీఆర్ ఎస్ పార్టీ నేతలు గాలిలో మేడలు కడుతున్నారని.. తెలంగాణలో మళ్లీ అధికారంలోకి వస్తామని కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు.

# త్వరలోనే ఆర్టీసీలో 3,038 ఉద్యోగాలకు నోటిఫికేషన్
## -మంత్రి పొన్నం



కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 20:
తెలంగాణ ఆర్టీసీలో ఖాళీలను భర్తీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. త్వరలోనే 3,038 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తామని చెప్పారు. వీటిలో 2 వేల డ్రైవర్ పోస్టులు, 743 శ్రామిక్ ఉద్యోగాలు, 84 డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్), 114 డిప్యూటీ సూపరింటెండెంట్ (మెకానికల్), 25 డిపో మేనేజర్/అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్, 18 అసిస్టెంట్ మెకానికల్ ఇంజినీర్ పోస్టులు, 23 అసిస్టెంట్ ఇంజినీర్ (సివిల్), 11 సెక్షన్ ఆఫీసర్ (సివిల్). 6 అకౌంట్ ఆఫీసర్స్, 7 మెడికల్ ఆఫీసర్స్ జనరల్, 7 మెడికల్ ఆఫీసర్స్ స్పెషలిస్ట్ పోస్టులు ఉంటాయని చెప్పారు.

# డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం చేయిచేయి కలుపుదాం: చిరంజీవి



కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 20:
నగరంలోని టీవర్క్స్ వద్ద నోటి క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సినీ నటుడు చిరంజీవి ల వర్చువల్ సందేశం పంపారు. డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం చేయిచేయి కలుపుదామన్నారు. వ్యసనాలకు బానిసలై కొందరు తమ కలలను దూరం చేసుకుంటున్నారని చెప్పారు. మాదకద్రవ్యాల కట్టడిపై ప్రభుత్వంతో పాటు అందరం అవగాహన కల్పించాలని కోరారు. డ్రగ్స్‌ను నిర్మూలిద్దామని పిలుపునిచ్చారు.

# బైక్‌ను తప్పించబోయి.. ఆర్టీసీ బస్సు బోల్తా.. పలువురికి గాయాలు



కబురు న్యూస్,మేళ్లచెరువు ఏప్రిల్ 20:
సూర్యాపేట జిల్లా చింతలపాలెం వద్ద ఆర్టీసీ బస్సు బోల్తాపడింది. ఈ ఘటనలో పలువురికి గాయాలయ్యాయి. బైక్‌ను తప్పించే క్రమంలో ఆర్టీసీ బస్సు అదుపు తప్పి బోల్తా పడింది. అక్కడే ఉన్న స్థానిక యువకులు బస్సులో చిక్కుకున్న ప్రయాణికులను బయటకు తీసి.. హుజూర్‌నగర్, కోదాడ ఏరియా ఆస్పత్రులకు తరలించారు. ప్రమాద సమయంలో బస్సులో 15 మంది ప్రయాణికులు ఉన్నారు. ఆర్టీసీ బస్సు కోదాడ నుంచి చింతలపాలెం వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది.




# పేద ముస్లింలకు న్యాయం జరగాలనే వక్ఫ్ చట్ట సవరణ బిల్లు
## - బండి సంజయ్

2లో

కబురు న్యూస్,పెద్దపల్లి ఏప్రిల్ 20:
ఆదివారం ( ఏప్రిల్ 20 ) పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఓ వివాహానికి హాజరైన అనంతరం మీడియాతో మాట్లాడుతూ వక్ఫ్ చట్టం సవరణ బిల్లుపై కీలక వ్యాఖ్యలు చేశారు కేంద్ర మంత్రి బండి సంజయ్.

తెలుగు దినపత్రిక
RNI APTEL/1999/00110
# కబురు
KABURU TELUGU DAILY

## సంపాదకీయం

# పైసా తక్కువ రూపాయ్!

"కాసులతో ప్రలోభపెట్టారు. వినకపోతే కేసులతో భయ పెట్టారు. 27 మంది విశాఖ కార్పొరేటర్లను కూటమి నేతలు ఈ విధంగా లొంగదీసుకున్నారు. సొంత బలం లేకున్నా మేయర్‌పై అవిశ్వాసాన్ని నెగ్గించుకున్నారు. ఈ అప్రజాస్వామిక చర్యకు కూటమి నేతలు పెట్టుకున్న ముద్దుపేరు 'ధర్మ విజయం'." నూరు ఎలుకల్ని తిన్న పిల్లి తీర్థయాత్రలకు పోయిందట! (ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత రాజకీయ చిత్రమిది)"విశాఖపట్నం నుంచి విజయవాడకు విమానంలో వెళ్లాలంటే హైదరాబాద్‌కు వెళ్లి రావాల్సి వస్తున్నది. ఇదీ మన పరిస్థితని టీడీపీ నేత గంటా శ్రీనివాసరావు ట్వీట్ చేశారు. దీన్ని బీజేపీ నేత విష్ణుకుమార్‌రాజు సమర్థించారు. అభివృద్ధికిబ్రాండ్ అంబాసిడర్‌నంటూ తన ఆటోబయోగ్రఫీని ప్రణాళికా సంఘం సభ్యులకు చంద్రబాబు వినిపించిన మరునాడే ఈపరిణామం."ఉట్టికెక్కలేనమ్మ స్వర్గానికి ఎక్కిందట! (ఇదీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ముఖచిత్రం) "ఐటీకి ప్రోత్సాహం పేరుతో పైసా తక్కువ రూపాయ్ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించింది. ముందుగా ప్రముఖ కంపెనీ టీసీఎస్‌కు 21 ఎకరాలు కేటాయించారు. ఆ వెంటనే ఊరూపేరూ లేని కంపెనీలు ఈ స్కీములో లైను కట్టాయి. ఐఎమ్‌జీ భారత్‌కు అయ్యలాంటి స్కెచ్.""లూటీ' కోసం కోటి విద్యలు'! (ఇది కొత్తపుంతలు తొక్కుతున్న అవినీతి చంద్రిక) "మద్యాన్ని ఏరులై పారిస్తే లోకకల్యాణార్థమట. దాన్ని నియంత్రిస్తే మహా పాతకమట!"వినేవాడు వెర్రివాడైతే, చెప్పేవాడు... ... ! (ఇదీ ఆంధ్రప్రదేశ్ సమాచార ప్రవంతి) రూపాయంటే నూరు పైసలు. ఒక్క పైసా తక్కువైనా అది రూపాయి కాదు. ఆ విలువ రాదు. మాటలైనా అంతే! ఆచరణకు నోచుకోకపోతే విలువుండదు. ఆచరణయోగ్యం కాని వాగ్దానాలు చేయడం, ఎగవేయడంలో ఇప్పటికే చంద్రబాబుది ఆలిండియా రికార్డు. మాటలతో మభ్యపెట్టి పబ్బం గడుపుకోవడంలో కూడా ఆయనకే వీరతాడు వేయాలి. మంచినీళ్లడిగితే మబ్బులవంక చూపెట్టి, 'అదిగదిగో' అన్న చందంగా కూటమి ప్రజాపాలన సాగుతున్నది. మరోపక్కన కాంట్రాక్టుల పేరుతో కమీషన్లు, కంపెనీల పేరుతో స్వీయ కైంకర్యాల కార్యక్రమం యథేచ్ఛగా జరుగుతున్నది.రాజధాని నిర్మాణం పేరుతో పిలిచిన 40 వేల కోట్ల రూపాయల విలువైన టెండర్లలో తొమ్మిదివేల కోట్లు 'మూల విరాట్టు' హుండీలోకి చేరుకునేవిధంగా మంత్రాంగం నడిచిందని 'సాక్షి' ఒక కథనంలో నిరూపించింది. దీనిపై వివరణ ఇచ్చే ప్రయత్నం గానీ, ఖండించే సాహసం గానీ ప్రభుత్వం చేయ లేదు. చేయదు. నవ్విపోదురుగాక, నాకేటి సిగ్గు అనే ధోరణి. రాజధాని కాంట్రాక్టుల్లో ఈ లెక్కన ఇరవై రెండున్నర శాతం హుండీ ఖాతాకు చేరాలన్నమాట. ఇటీవల ప్రణాళికా సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి చెప్పిన వివరాలను బట్టి ఇంకో 37 వేల కోట్ల రూపాయలకు టెండర్లను పిలవాల్సి ఉన్నది.అమరావతి పేరుతో జరుగుతున్న ఈ తతంగంలో కాంట్రాక్టర్లు చేసే సంతర్పణ కంటే అక్కడ జరిగిన, జరుగుతున్న భూభాగోత లబ్ధి చాలా ఎక్కువని ఇప్పటికే పలు ఆరోపణలు, విమర్శలు వెలువడ్డాయి. అందుబాటులో ఉన్న 55 వేల ఎక రాలకు తోడు మరో 45 వేల ఎకరాలతో అమరావతి పార్ట్–2ను త్వరలో విడుదల చేయనున్నట్టు తెలుస్తోంది. దీనిపైనా పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి.రాజధాని కోసం ప్రభుత్వమే లక్ష ఎకరాలను సేకరించడం ఎందుకని విజ్ఞులూ, తటస్థ రాజ కీయవేత్తలూ ప్రశ్నిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఈ ప్రతిపాదిత వైశాల్యం సుమారు మూడింట రెండొంతులు. అక్కడ కోటీ ఇరవై లక్షలమంది నివసిస్తున్నారు. దాని ప్రకారం ఆలోచిస్తే మొత్తం విజయవాడ, గుంటూరు, తెనాలి, మంగళగిరి – తాడేపల్లి నగరాలను పూర్తిగా ఖాళీ చేసి ఇక్కడ నింపేసినా ఇంకా సగం స్థలం ఖాళీగానే ఉంటుంది.రాజధాని నిర్మాణానికి సంబంధించి నిన్ననే 'ఈనాడు' పత్రిక ఒక ఆకర్షణీయమైన కథనాన్ని అచ్చేసింది. సరికొత్త సచి వాలయ టవర్ల నిర్మాణం కోసం రూ.4,688 కోట్ల అంచనా వ్యయంతో సీఆర్‌డీఏ టెండర్లను పిలిచిందట! ఇందులో ఐదు ఐకానిక్ టవర్లుంటాయని ఆ గ్రాఫిక్ బొమ్మను కూడా అచ్చేశారు. రాబోయే వంద సంవత్సరాలను దృష్టిలో పెట్టుకొని నిర్మించిన కొత్త పార్లమెంటు భవనాన్ని కూడా వెయ్యి కోట్ల లోపు వ్యయంతోనే పూర్తి చేశారు. ఈమధ్యనే కట్టిన తెలంగాణా సెక్రటేరియట్‌కయిన ఖర్చు కూడా వెయ్యి కోట్ల లోపే! అమరావతిలో మాత్రం ఎంత భారీ ఖర్చయితే అంత ప్రయోజనం అను కున్నారేమో గాని ఐదు ఐకానిక్ టవర్లను నిర్మించే పనిలో పడ్డారు. 'ఈనాడు' రాసిన ఈ కథనంలోనే ఇంకో గమనించదగ్గ విషయం కూడా ఉన్నది.ఈ గ్రాండ్ సెక్రటేరియట్ నిర్మాణానికి 60 వేల టన్నుల స్టీల్ అవసరమవుతుందట! దీనికోసం సీఆర్‌డీఏ అధికారులు రాయ గఢలోని ఫ్యాక్టరీని పరిశీలించి వచ్చారట! ఇక్కడ స్టీల్ కొనుగోలు చేసి బళ్లారి, తిరుచిరాల్లి వర్క్‌షాపుల్లో ఫ్యాబ్రికేట్ చేయించాలని నిర్ణయించారట! ఈ విషయం తెలిసిన తర్వాత విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కార్మికులు భగ్గుమంటున్నారు. మెడ మీద ప్రైవేటీకరణ కత్తి వేలాడుతున్న విశాఖ ఫ్యాక్టరీకి ప్రభుత్వ ఆర్డర్లను అప్పగిస్తే ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఉండేది కదా అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విశాఖ ఉక్కును ఆంధ్రుల హక్కుగా నిలబెట్టడంలో ప్రభుత్వ చిత్తశుద్ధి ఏపాటిదో ఈ వ్యవహారంతో తేలిపోయిందన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి.విశాఖ ఉక్కు సంగతే కాదు. పోలవరం ప్రాజెక్టు విషయంలో కూడా చంద్రబాబు సర్కార్ ఏపీ ప్రజలను మోస గిస్తున్నది. 45.72 మీటర్ల ఎత్తు వరకు నీళ్లు నిలబెట్టుకునేందుకు పోలవరం ప్రాజెక్టుకు గోదావరి ట్రిబ్యునల్ అనుమతి ఉన్నది. తెలుగుదేశం పార్టీ భాగస్వామిగా ఉన్న ఎన్డీఏ కేబినెట్ ఇటీవల దాని ఎత్తును 41.5 మీటర్లకు కుదిస్తూ ఆ మేరకు నిధులనుఅందజేయాలని నిర్ణయించింది. చంద్రబాబు సర్కార్ తలూపింది.'పోలవరం ఆంధ్రుల జీవనాడి' అని బాబు మాట్లాడు తూంటారు. ఇప్పుడా నాడి స్పందన కోల్పోయినట్టే! 35 మీటర్ల ఎత్తునకు పైన లభ్యత ఉంటేనే జలాలు కుడి, ఎడమ కాల్వలకు పారుతాయి. ఇప్పుడా లభ్యత 45.72 మీటర్లకు బదులుగా 41.5 మీటర్లకు మాత్రమే పరిమితం కానున్నది. నిల్వ సామర్థ్యం 194 టీఎమ్‌సీల నుంచి 115 టీఎమ్‌సీలకు తగ్గిపోతుంది. ఈ కారణం వల్ల ఉత్తరాంధ్ర సుజల ప్రవంతి, కృష్ణా ద్వారా పెన్నాతో అను సంధానం వంటి మాటలన్నీ కాకమ్మ కబుర్లు కాబోతున్నాయి.ఈ విషయాన్ని దాచేసి ప్రజలను మభ్యపెట్టడానికి 'గోదా వరి %–% బనకచర్ల అనుసంధానం' అనే పాటను చంద్రబాబు పదేపదే ఆలపిస్తున్నారు. పోలవరం ఆయకట్టుకే సరిపోనివిధంగా కుదించిన ప్రాజెక్టుతో ఈ అనుసంధానం ఎట్లా సాధ్య మవుతుందో ప్రభుత్వ ఇరిగేషన్ అధికారులైనా ప్రజలకు వివరించాలి. ఎన్నికలకు ముందు చెప్పిన 'సూపర్ సిక్స్' హామీలను అటకెక్కించిన సంగతి తెలిసిందే. ఇప్పుడాయన 'అభివృద్ధికి ఆరు మెట్లు' అనే కొత్త సిద్ధాంతాన్ని ప్రవచిస్తున్నారు. ఇటీవల రాష్ట్రానికి వచ్చిన ప్రణాళికా సంఘం బృందానికి కూడా తన ఆరు మెట్ల సిద్ధాంతాన్ని వివరించినట్టు 'ఈనాడు' రాసింది.'ఆరు మెట్ల' అభివృద్ధిలో మొదటి మెట్టుగా పోలవరం – బనకచర్ల అనుసంధానాన్నే ఆయన ప్రస్తావించారు. ఇదెంత బోగస్ వ్యవహారమో పోలవరం ఎత్తు కుదింపుతోనే తేలిపోయింది.

# బీజేపీ.. బీఆర్ ఎస్ లను ఎవరూ నమ్మరు

మొదటి పేజీ తరువాయి
కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణకు ఏం చేసిందని కాషాయ నేతలు ఓట్లు అడుగుతున్నారని.. కేంద్ర నుంచి తెలంగాణకు రావలసిన నిధుల్లోఅన్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే కూనంనేని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రాష్ట్రానికి ప్రత్యేక నిధులు కేటాయించిన బీజేపీ ప్రభుత్వం.. తెలంగాణకు మాత్రం 2.4 శాతమే ఇస్తూ.. నిబంధనలకు విరుద్ధంగా.. ఏకపక్షంగా కేంద్ర ప్రభుత్వం పాలన ఉందని దుయ్యబట్టారు.

# పేద ముస్లింలకు న్యాయం జరగాలనే వక్ఫ్ చట్ట సవరణ బిల్లు

మొదటి పేజీ తరువాయి
పేద ముస్లీములకు న్యాయం జరగాలనే వక్ఫ్ చట్ట సవరణ బిల్లు అని అన్నారు. బడాచోర్ లందరు కలిసి మీటింగు పెట్టడం సిగ్గుచేటు అని.. పేద ముస్లీములను దోచుకున్న ఎంఐఎం పార్టీకి కాంగ్రెస్, బిఆర్ఎస్ మద్దతు పలకడం విడ్డూరంగా ఉందని అన్నారు బండి సంజయ్.టైటిల్ డీడ్ లేని భూములను వక్ఫ్ పేరుతో ఆక్రమించుకున్న చరిత్ర ఎంఐఎం ది అని.. 8లక్షల ఎకరాల భూమి,10లక్షల కోట్ల సంపద ఉన్నా.. ఒక్క పేదవాడికి ఉపయోగపడని సంస్థ వక్ఫ్ అని అన్నారు. రాముడి గురించి ఆధారాలు అడిగిన మీరు.. వక్ఫ్ గురించి ఆదారాలు ఎందుకు అడగరని మండిపడ్డారు బండి సంజయ్. న్యాయస్థానాలపై తనకు నమ్మకం ఉందని.. కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం దొంగ నాటకాలు ఆడుతున్నాయని అన్నారు.మంచి ఉద్దేశ్యంతో బిల్ తీసుకువస్తే..ప్రతిపక్ష పార్టీలు మత కోణంలో విద్వేశాలు రెచ్చగొడుతున్నాయని ఫైర్ అయ్యారు. వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం వెంటనే చెల్లించాలని..కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు రైతుల విషయాన్ని పక్కన పెట్టి వక్ఫ్ మీటింగు కోసం తాపత్రయ పడుతున్నాయని అన్నారు బండి సంజయ్.

# క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో యువకుడి మృతి



**కీసర:**
మేడ్చల్ జిల్లా కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో విషాదం చోటు చేసుకుంది. రాంపల్లి దాయరలో క్రికెట్ ఆడుతూ గ్రౌండ్‌లోనే ప్రణీత్ (32) అనే యువకుడు గుండెపోటుతో మృతి చెందాడు. అతడిని పాత బోయినపల్లికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. త్యాగి స్పోర్ట్స్ వెన్యూ గ్రౌండ్‌లో క్రికెట్ అడుతుండగా అతడికి గుండెపోటు వచ్చింది. అప్రమత్తమైన సహచర ఆటగాళ్లు వెంటనే ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. ఈ ఘటనతో మృతుడి కుటుంబం విషాదంలో మునిగిపోయింది.

## పటాన్ చెరువులో విషాదం: బస్సు ఎక్కుతూ జారిపడిన ప్రయాణికుడు.. చికిత్సపొందుతూ మృతి..




హైదరాబాద్ పటాన్ చెరువు బస్టాండ్‌లో విషాద ఘటన జరిగింది. బస్సు ఎక్కుతూ జారిపడిన ఓ వ్యక్తి మృతి చెందాడు.. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే..పటాన్ చెరువు బస్టాండ్‌లో జాన్ మహమ్మద్ అనే వ్యక్తి బస్సు ఎక్కుతూ కాలు జారి బస్సు వెనుక చక్రం కిందపడ్డాడు. మెదక్ డిపోకు చెందిన బస్సు కిందపడ్డాడు.తీవ్రగాయాలుకావడంతో.. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్సకు సంగారెడ్డి ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ప్రయాణికుడు జాన్ మహమ్మద్ మృతి చెందాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పటాన్ చెరువు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు పటాన్ చెరువులో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు.

## తెలుగు రాష్ట్రాల్లో అకాల వర్షాలకు చాన్స్.. వాతావరణ శాఖ హెచ్చరిక

తెలుగు రాష్ట్రాల్లో భిన్నవాతావరణం కనిపిస్తోంది. ఓ వైపు భీభత్సమైన ఎండలు జనాలను ఉక్కిరిబిక్కి చేస్తుంటే.. అంతలోనే వర్షాలు అల్లకల్లోలం సృష్టిస్తున్నాయి. అప్పుడప్పుడు ఈదురుగాలుతో కూడిన వడగళ్ల వానలు బెంబేలెత్తిస్తున్నాయి. ఈ క్రమంలో వాతావరణశాఖ మరోసారి హెచ్చరికలు జారీ చేసింది. ద్రోణి ప్రభావంతో సోమ, మంగళవారాల్లో పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందంటోంది. ఏపీతో పాటు తెలంగాణలోని పలు జిల్లాలకు ఇప్పటికే ఎల్లో అలర్ట్ జారీ చేసింది.తెలంగాణలోని వరంగల్, ఖమ్మం, ఉమ్మడి నల్లగొండ జిల్లాలతో పాటు సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశముందని ఉందంటోంది వాతావరణ శాఖ. అలాగే పగటి ఉష్ణోగ్రతలు సైతం ఏమాత్రం తగ్గవంటోంది. 40 నుంచి 45 డిగ్రీల వరకు నమోదవుతాయని తెలిపింది. ఆదివారం ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా 43.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించింది.ఇటు ఆంధ్రప్రదేశ్ లోనూ సోమ, మంగళవారాల్లో పలు జిల్లాల్లో అకాల వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది.

# సమయానికి దేవుడిలా వచ్చాడు.. ప్రాణాలు పణంగా పెట్టి..!



తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలో ఓ 3వ తరగతి విద్యార్థి రోజులానే స్కూల్ నుంచి ఇంటికి వెళ్తున్నాడు. కానీ ఆరోజు వర్షం పడడంతో అతను వెళ్లే దారిలో భారీగా నీళు మలిచాయి. ఇక వేరే దారి లేఖ, ఆ విద్యార్థి నీటిలోంచే నడుచుకుంటూ వెళ్తున్నాడు. అయితే ఇంతలో సమీపంలోని జంక్షన్ బాక్స్ నుంచి ఓ కరెంట్ వైర్ తెగి ఆ బాలుడు నడుస్తున్న నీటిలో పడిపోయింది. దాంతో ఆ బాలుడు షాక్‌కు గురయ్యాడు. విద్యార్థి నీటిలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నా అటు వైపుగా వెళుతున్న వారు ఎవరూ రక్షించడానికి ముందుకు రాలేదు. కానీ అదే దారిలో వెళ్తున్న "కన్నన్" అనే యువకుడు నీటిలో పడిపోయి ఉన్న విద్యార్తిని గమనించాడు. వెంటనే బైక్‌ను వదిలేసి ప్రాణాలకు తెగించి ఆ విద్యార్థిని నీటిలోంచి బయటకు తీసుకొచ్చాడు. తర్వాత హాస్పిటల్‌కు తరలించాడు. అయితే ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వీడియో చూసిన వారందరూ ఆ యువకుడు చేసిన ధైర్యసాహసాన్ని అభినందిస్తున్నారు

# కర్ణాటక మాజీ డీజీపీ అనుమానాస్పద మృతి..!



బెంగళూరు: కర్ణాటకలో దారుణం చోటుచేసుకుంది. మాజీ డీజీపీ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. గుర్తుతెలియని వ్యక్తులు ఆయన్ను హత్య చేసి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.1981 బ్యాచ్‌కు చెందిన ఓం ప్రకాశ్ కర్ణాటక మాజీ పోలీస్ చీఫ్‌గా పని చేశారు. ప్రస్తుతం రిటైర్ అయిన ఆయన బెంగళూరులోని హెచ్ఎస్ఆర్ లేఅవుట్‌లోని తన ఇంట్లో ఉంటున్నారు. ఆయన చనిపోయారన్న సమాచారం అందడంతో పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. రక్తపు మడుగులో పడి ఉన్న ఆయనను ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే ఆయన మృతి చెందినట్లు అధికారికంగా ధ్రువీకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. మాజీ అధికారిని హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని విషయాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కర్ణాటక మాజీ డీజీపీ ఓం ప్రకాశ్ మృతిపై బెంగళూరు అదనపు పోలీస్ కమిషనర్ వికాస్ కుమార్ స్పందించారు. "ఆదివారం సాయంత్రం 4-4.30 గంటల సమయంలో మాకు సమాచారం వచ్చింది. మేం ఆయన కుమారుడిని కాంటాక్ట్ చేశాం. ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం. చాలా వరకు రక్తం పోయింది. పదునైన ఆయుధంతో దాడి చేసినట్లు కనబడుతోంది" అన్నారు.

# అనితర సాధ్యుడు చంద్రబాబుకు వజ్రోత్సవ జన్మదిన శుభాకాంక్షలు: పవన్ కల్యాణ్



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 'ఎక్స్' వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. "అనితర సాధ్యుడు చంద్రబాబుకు వజ్రోత్సవ జన్మదిన శుభాకాంక్షలు. రాష్ట్ర ప్రగతిని పునరుజ్జీవింపచేయడం ఆయన వంటి దార్శనికుడికే సాధ్యం. చంద్రబాబు విజన్, నిరంతరం పనిలో చూపే ఉత్సాహం అద్భుతం. భవిష్యత్తు అంచనా వేసి వ్యవస్థలను నడిపించే విధానం స్ఫూర్తిదాయకం. ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని దేవుణ్ని ప్రార్థిస్తున్నా" అని పవన్‌కల్యాణ్ తెలిపారు.

### ఆయురారోగ్యాలతో మరిన్ని పుట్టిన రోజులు చేసుకోవాలి: గవర్నర్

సీఎం చంద్రబాబుకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో మరిన్ని పుట్టినరోజులు నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఏపీ అభివృద్ధికి ఆయన కృషి కొనసాగాలన్నారు.

### రాష్ట్ర ప్రజలకు మార్గదర్శకంగా నిలిచారు: నందమూరి రామకృష్ణ

సీఎం చంద్రబాబుకు నందమూరి రామకృష్ణ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దూరదృష్టి గల నాయకత్వంతో ఆయన రాష్ట్ర ప్రజలకు మార్గదర్శకంగా నిలిచారన్నారు. అభివృద్ధి ప్రదాతగా ఏపీని అభివృద్ధి మార్గంలో నడిపిస్తున్నారని చెప్పారు. ఆయురారోగ్యాలతో విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

కబురు
KABURU TELUGU DAILY
సోమవారం ఏప్రిల్ 21 2025

# కక్ష సాధింపు చర్యలు మానుకుని అభివృద్ధి పై దృష్టి పెట్టాలి...

- బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి..
- మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకిల్ అమెర్..





**కబురు న్యూస్,బోధన్ ఏప్రిల్ 20..**
కక్ష సాధింపు చర్యలు మానుకొని బోధన్ నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని మాజీ మంత్రి,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే షకీల్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహించే రజతోత్సవ సభ కు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం బోధన్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమెర్ హాజరై మాట్లాడారు. ఎన్నికల అనంతరం నియోజకవర్గ ప్రజలకు దూరంగా ఉండాల్సి వచ్చినందుకు తనను క్షమించాలని కోరారు. కేసులకు, పలువురు పెట్టిన ఇబ్బందులకు తాను దూరంగా ఉండలేదని అనారోగ్య కారణాలతో నియోజకవర్గానికి రాలేక పోయాయని అన్నారు. తనపై కాకుండా తన కుటుంబ సభ్యులపై అక్రమ కేసులు పెట్టి వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను నియోజకవర్గంలో లేని సమయంలో కస్టం మిల్లింగ్ లో అక్రమాలకు పాల్పడ్డారంటూ కక్షపూరితంగా కేసులు నమోదు చేయించారని మండిపడ్డారు. ప్రజా ప్రతినిధులుగా ఎంపికైన వ్యక్తులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలి తప్ప కక్షపూరిత రాజకీయాలు చేయవద్దని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన చేపట్టిన అభివృద్ధి శూన్యమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభోత్సవాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలంతా కేసీఆర్ పాలన కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గిర్ధావర్ గంగారెడ్డి, ఎడపల్లి మాజీ ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్, బోధన్,ఎడపల్లి,రెంజల్, నవీపేట్, మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్, నరేంద్రబాబు, శ్రీరామ్, భూమారెడ్డి, నర్సింగ్ రావు, నాయకులు అబ్దుల్ వాసే, నాగేందర్ రెడ్డి, భారీ, గంగారాం, శ్రీనివాస్, మాజీ ఎంపిటీసీ లు మనిషా, వనజ, పద్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదానికి గురైన డంపింగ్ యార్డు ను పరిశీలించిన సబ్ కలెక్టర్...




**కబురు న్యూస్,బోధన్ ఏప్రిల్ 20..**
బోధన్ పట్టణ శివారులోని పాండుఫారం లో గల మున్సిపల్ డంపింగ్ యార్డు ను సబ్ కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించారు. డంపింగ్ యార్డు అగ్నికి ఆహుతైన విషయం తెలుసుకున్న సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఆదివారం మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణతో కలిసి డంపింగ్ యార్డు ను పరిశీలించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని సిబ్బందికి తగు సూచనలు చేశారు. అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం...




- సబ్ కలెక్టర్ వికాస్ మహతో..

**కబురు న్యూస్,బోధన్ ఏప్రిల్ 20..**
అగ్రి ప్రమాదాలపై అప్రమత్తత అవసరమని ఇందుకు ప్రజలను మరింత చైతన్య వంతం చేయాల్సిన బాధ్యత ఉందని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పేర్కొన్నారు. బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ లో గల అగ్ని మాపక శాఖ కేంద్రంలో కేంద్ర ఇంచార్జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం అగ్ని మాపక శాఖ వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో విచ్చేసి మాట్లాడారు. అగ్ని మాపక సిబ్బంది ప్రజలను చైతన్య వంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డ్ బిల్లుకు వ్యతిరేకంగా వేల మందితో భారీ ర్యాలీ

- పార్టీలకు అతీతంగా పాల్గోన్న మైనార్టి నాయకులు...




**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,ఏప్రిల్ 20 :**
వక్ఫ్ బోర్డు చట్టంను సవరణ చేయడాన్ని ముస్లింలు ఖండించారు. వక్ఫ్ బోర్డు ఆస్తులను ప్రభుత్వం తమ ఆధీనంలోకి తీసుకొని ముస్లిం మైనార్టీ సమాజాన్ని బలనహీన పరిచేలా కేంద్రం కుట్రపన్ను తోందని ఆరోపించారు.వక్ఫ్ బోర్డు చట్టం సవరణను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తు నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు.అదివారం నగరంలోని అర్సపల్లి నుంచి నగరంలోని నెహ్రు పార్క్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ,ఎట్టి పరిస్థితుల్లో వక్ఫ్ బిల్లును అమలు కానివ్వం చట్ట ప్రకారం కోర్టుల ద్వారా దాన్ని అడ్డుకుంటాం అన్నారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ తరపున రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సుప్రీంకోర్టులో సొంత ఖర్చులతో పిటిషన్ దాఖలు చేశానని గుర్తు చేశారు.వక్ఫబిల్ చట్టం చట్టబద్ధతపై సుప్రీం కోర్టులో విచారణ మొదలు పెట్టింది.కేంద్ర ప్రభుత్వానికి మొట్టికాయలు వేస్తూ వివరణ కోరిందన్నారు. విచారణకు ముందు సుప్రీంకోర్టు తమ ఎదుట రెండు ప్రశ్నలు ఉన్నాయని అవి మొదటిది కేసును విచారించాలా? లేదంటే హైకోర్టుకు అప్పగించాలా? అని పేర్కోన్నదని అన్నారు.పార్లమెంట్ చట్టం ద్వారా మత విశ్వాసంలో కీలకమైన అంతర్భాగ అంశాల్లో తలదూర్చడమే అన్నారు ఆర్టికల్ 25, 26లకు వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టం ఉందని సుప్రీంకోర్టుకు తెలిపాము అన్నారు.ఆస్తుల సర్వే బాధ్యత కలెక్టర్‌కు ఇచ్చారని ఇది రాజ్యాంగ విరుద్ధమన్నారు.గతంలో ముస్లింలు మాత్రమే వక్ఫ్ కౌన్సిల్,బోర్డులో భాగమని సవరణ తర్వాత హిందువులు కూడా భాగం కావొచ్చని ఇది పార్లమెంటరీ చట్టం ప్రాథమిక హక్కులను ప్రత్యక్షంగా ఉల్లంఘించడమేనన్నారు.భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుపై మాకు పూర్తి స్థాయి నమ్మకం ఉందని తప్పకుండా మాకు న్యాయం జరుగుతుందన్నారు.ఈ ర్యాలీలో ఉర్దు అకాడమీ చైర్మెన్ తాహేర్,కమీటి కన్వనర్ కరీముద్ధిన్ కమాల్,హాఫీజ్ లాయఖ్ ఖాన్,మాజీ కార్పొరేటర్లు హరోణ్ ఖాన్, ఖుద్దుస్, ముజాహిద్ లతో పాటు మైనార్టి నాయకులు, యువత పాల్గోన్నారు.

## చదరంగం క్రీడలో గెలిచిన వారికి నగదు బహుమతి అందజేత



**కబురు న్యూస్,ఏర్గట్ల,ఏప్రిల్ 20 :**
మండల కేంద్రంలో ఏర్గట్లలో స్థానిక యువకులు మెరుగు అనిల్, సంగేమ్ అజయ్ చెస్ గంబిట్ క్లాస్ టోర్నమెంట్ ను ఆదివారం నిర్వహించారు.చదరంగం క్రీడా నిర్వాహకులు మెరుగు అనిల్,సంగెం అజయ్,మొదటి బహుమతి ప్రదాత నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివకుమార్ రూ.5000లు,ద్వితీయ బహుమతి కుశ అనిల్ రూ.2500లు అందజేశారు.మొదటి బహుమతి విన్నర్ ఘనపురం రక్షిత్,రెండవ బహుమతి మెరుగు అనిల్
స్థానిక యువకులు ఇద్దరు గెలుచుకున్నారు.టోర్నమెంట్ లో సుమారు 50 మంది సభ్యులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకం

- తెలంగాణ సమాజంలో ధనిక,పేద అంతరాన్ని తొలగించింది...
- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ...
- లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం...




**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,ఏప్రిల్ 20 :**
తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టడం చారిత్రాత్మకమని, దేశంలోనే మరెక్కడా ఈ తరహా కార్యక్రమం అమలు చేయడం లేదని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీస్ శాఖల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ హర్షం వెలిబుచ్చారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం తెలంగాణ సమాజంలో ధనిక, పేద అంతరాన్ని దూరం చేసిందని ఆయన అభిప్రాయపడ్డారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని 17వ డివిజన్లో గల దుబ్బ అభయహస్తం కాలనీలో సన్నబియ్యం లబ్ధిదారులతో కలిసి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సహపంక్తి భోజనం చేశారు. స్థానికులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుండడం పట్ల లబ్ధిదారులు ఈ సందర్భంగా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. తమ పిల్లలను పాఠశాలకు పంపే సమయంలో ఇదివరకు దొడ్డుబియ్యంతో వండిన భోజనం టిఫిన్ లో పెట్టి ఇచ్చేవారమని, దీంతో వారు సన్నబియ్యం తినే పిల్లలతో కలిసి బడిలో భోజనం చేసేందుకు ఒకింత ఇబ్బంది పడేవారని స్థానిక మహిళలు మంజుల, రాజశ్రీ, నసీం తదితరులు ప్రభుత్వ సలహాదారు దృష్టికి తెచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం అందిస్తుండడంతో తమ పిల్లలు కూడా బడులలో ఆర్థిక పలుకుబడి కలిగిన కుటుంబాల పిల్లలతో కలిసి సంతోషంగా భోజనం చేస్తున్నారని హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ, పేద, సామాన్య ప్రజలు కూడా సన్న బియ్యంతో కడుపు నిండా భోజనం చేయాలనే బృహత్తర సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు ప్రతీ నెల ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తోందని అన్నారు. ఒక్క నిజామాబాద్ జిల్లాలోనే రేషన్ కార్డులు కలిగిన 4,02,154 కుటుంబాలలోని 13,10,012 మంది సభ్యులకు ప్రతీ నెల 8248.076 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం ఉచితంగా అందించడం జరుగుతోందన్నారు. ఆర్థిక స్థితిమంతులతో సమానంగా తాము కూడా సన్న బియ్యంతో భోజనం చేస్తున్నామని పేద కుటుంబాలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, వారి ముఖాలపై చిరునవ్వు కనిపిస్తోందన్నారు. సన్నబియ్యం పంపిణీ విషయమై ప్రతిపక్ష పార్టీ నాయకులు కేంద్రం నిధులు సమకూరుస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని షబ్బీర్ అలీ ఆక్షేపించారు. అదే నిజమైతే ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో సన్నబియ్యం ఎందుకు పంపిణీ చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. పన్నుల రూపంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి చెల్లిస్తున్న దానిలో, కేవలం 42 శాతం నిధులను మాత్రమే తిరిగి కేంద్రం తెలంగాణకు కేటాయిస్తోందని అన్నారు. అన్ని దక్షిణాది రాష్ట్రాలకు కూడా ఇదే తరహాలో నిధుల కేటాయింపులు జరుగుతున్నాయని తెలిపారు. అదే సమయంలో ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాలకు మాత్రం వారు చెల్లిస్తున్న పన్నులకు కేంద్రం మరింత అదనంగా నిధులను జోడిస్తూ కేటాయింపులు చేస్తోందని అన్నారు. ప్రజలు వాస్తవాలు గమనించాలని ఆయన కోరారు. ఎవరెన్ని మాట్లాడినా సన్నబియ్యం పంపిణీతో తెలంగాణాలో ధనిక కుటుంబాల వారితో సమానంగా పేద కుటుంబాలు కూడా సన్న బియ్యంతో భోజనం చేస్తున్నారని, వారి ఆత్మగౌరవం ఇనుమడించిందని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు.సన్న బియ్యం లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం చేయడం తనకు కూడా ఎంతో సంతృప్తిని కలిగించిందని అన్నారు.ఆయన వెంట రాష్ట్ర వ్యవసాయ,రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్,నుడా చైర్మన్ కేశ వేణు,డీఎస్ఓ అరవింద్ రెడ్డి,సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి,రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధి పార్థసారథి తదితరులు ఉన్నారు.

## ఉత్తమ వైస్ చైర్మన్ గా జిలకర్ విజయానంద్

- జేసీఐ ఇండియా అలుమ్ని జాతీయ వైస్ చైర్మన్ జైకుమార్ చే ప్రశంసా పత్రం...

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,ఏప్రిల్ 20 :**
జేసీఐ ఇండియా అలుమ్ని జాతీయ వైస్ చైర్మన్ జైకుమార్ అధికార పర్యటనలో భాగంగా జోన్ 12వ సమావేశం హైదరాబాద్ లో ఒక హెూటల్ లో నిర్వహించారు.2025 కార్యక్రమాల వివరాలు,తదిర అంశాలపైన సమావేశం నిర్వహించారు.దీనిలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరచిన వారిని జాతీయ వైస్ చైర్మన్ జైకుమార్ ప్రశంస పత్రాలు అందచేశారు.జిల్కార్ విజయానంద్ కు మంచి కార్యక్రమాలు నిర్వహించినందుకు ఉత్తమ వైస్ చైర్మన్ గా ప్రశంస పత్రం అందజేశారు.ఈ కార్యక్రమం లో జోన్ చైర్మన్ డీవీఎస్ పీ గుప్తా,జాతీయ,జోన్ అధికారులు మనోజ్,వినయ్ మెహతా,ప్రశాంత్,నవీన్ చావ్లా, శ్యాంసుందర్,శ్రీనివాస్,రాధాకృష్ణ,విశాఖ మాశంకర్,మాజెట్టి నవీన్ సభ్యులు పాల్గొన్నారు.



# కురుమ కులస్తులకు ప్రభుత్వ సహకారం ఎల్లప్పుడు ఉంటుంది



– ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్..

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,ఏప్రిల్ 20 :** కాంగ్రెస్ ప్రభుత్వం తరపున తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు.నిజామాబాద్ పట్టణంలోని పులాంగ్ రోడ్ లో కురుమ సంఘ కమ్యూనిటీ హాల్ ను ఆదివారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన భవన నిర్మాణానికి కృషి చేసిన సభ్యులందరినీ అభినందిస్తూ వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి,ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహర్ బిన్ హంధాన్,రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్,నుడా చైర్మన్ కేశ వేణు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జె.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు



**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,ఏప్రిల్ 20 :** అగ్నిమాపక వారోత్సవాలు ఆదివారం ముగిశాయి.ఈ కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అగ్నిమాపక కేంద్రంలోని అన్ని పరికరాలు క్లుప్తంగా పరిశీలించారు.స్కూలు విద్యార్థులకు ఎస్సే రైటింగ్,డ్రాయింగ్ కాంపిటీషన్ పిల్లలకు బహుమతులు అందజేశారు.రిటైర్ అయిన ఫైర్ ఆఫీసర్లను,లీడింగ్ ఫైర్ మేలు ఫైర్ మాన్లకు శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అగ్ని ప్రమాదాలు ఎలా ఎక్కడ సంభవిస్తాయో తెలియదని అన్నారు. మన ఇంట్లో కానీ,మనం కూర్చునే కారులో కానీ,మనం ఇక్కడ కూర్చున్న గాని ఎక్కడ ఉన్న కానీ అగ్నిప్రమాదం సంభవించవచ్చని అన్నారు.దానికంటే ముందు మనం ఫైల్ ప్రికాషన్స్ ఫైర్ సేఫ్టీ మెజర్స్ కంపల్సరీ బిగించుకోవాలన్నారు. కంపల్సరీ పాటించాలన్నారు.ఫైర్ సేఫ్టీ పాటించాలని సూచించారు.అందరూ తప్పకుండా ఫైర్ సేఫ్టీని వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ టి. పరమేశ్వర్,ఫైర్ ఆఫీసర్ పి.నర్సింగ్ రావ్,ఆర్మూర్ ఫైర్ ఆఫీసర్ మధుసూదన్,ఐఎస్డీడీఎఎల్, ఫైర్ ఆఫీసర్ విక్రమ్ పాల్గొన్నారు.

# జిల్లాజడ్జికి సివిల్ కోర్టు సిబ్బంది వీడ్కోలు



**కబురు న్యూస్,నిజామాబాద్ లీగల్,ఏప్రిల్ 20 :** పెద్దపల్లి జిల్లాకోర్టుకు బదిలీపై వెళుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాలను నిజామాబాద్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సిబ్బంది హ్రిషికేశ్,బలరాం,అంజద్,గంగాధర్,పద్మ తదితరులు శాలువా,మెమోంటోతో సత్కరించి వీడ్కోలు పలికారు.జిల్లాకోర్టు ప్రాంగణంలోని సమావేశపు హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్జి సునీత మాట్లాడుతూ,సివిల్ కోర్టు సిబ్బంది కోర్టులో దాఖలైన దావాలను చాలా జాగ్రత్తలు మేటెన్స్ చేయాలని సూచించారు.విలువైన డాక్యుమెంట్స్ ఫైల్స్ తో ఉంటాయని,కంటికి రెప్పలా కాపాడుకోవాలని అన్నారు.

# అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం... సబ్ కలెక్టర్ వికాస్ మహతో..

**కబురు న్యూస్,బోధన్ ఏప్రిల్ 20..** అగ్రి ప్రమాదాలపై అప్రమత్తత అవసరమని ఇందుకు ప్రజలను మరింత చైతన్య వంతం చేయాల్సిన బాధ్యత ఉందని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పేర్కొన్నారు. బోధన్ పట్టణంలోని శక్కర్



నగర్ లో గల అగ్ని మాపక శాఖ కేంద్రంలో కేంద్ర ఇంచార్జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం అగ్ని మాపక శాఖ వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో విచ్చేసి మాట్లాడారు. అగ్ని మాపక సిబ్బంది ప్రజలను చైతన్య వంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# నిజామాబాద్ గిరిరాజ్ కాలేజీలో నేటినుండి రైతు మహోత్సవం

- ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రులు తుమ్మల,ఉత్తమ్,జూపల్లి...
- మూడు రోజుల పాటు కార్యక్రమాల నిర్వహణ...
- వ్యవసాయ,అనుబంధ రంగాల స్టాళ్ల ప్రదర్శన...
- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి...





**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,ఏప్రిల్ 20 :** రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి 23 వరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రైతు మహోత్సవం నిర్వహించనున్నారని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగే మహోత్సవాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి,నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ఉదయం 11.00 గంటలకు ప్రారంభిస్తారని అన్నారు.మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో రైతులు వారు పండించిన ఉత్పత్తులతో పాటు వ్యవసాయ,వ్యవసాయ అనుబంధ రంగాల ఉత్పత్తులు సైతం ప్రదర్శనలో ఉంచనున్నారని,సుమారు 150 స్టాల్స్ ఏర్పాటు చేయడంజరిగిందని వివరించారు.వ్యవసాయ,ఉద్యానవన, పశు సంవర్థక,మత్స్య శాఖల శాస్త్రవేత్తలు,నిపుణులు,వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు నూతన వ్యవసాయ పద్ధతులపై మూడు రోజుల పాటు వర్క్ షాపు నిర్వహించనున్నారని కలెక్టర్ తెలిపారు.పురస్కారాలు అందుకున్న అభ్యుదయ రైతులతో పాటు రైతు ఉత్పాదక సంస్థలు తమ అనుభవాలు పంచుకునేందుకు రైతు మహోత్సవం వేదికగా నిలవనుందని అన్నారు.

# భూ భారతి ద్వారా పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తుల క్రమబద్ధీకరణ

- వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్,మ్యూటేషన్ కు భూమి పటం...
- అవగాహన సదస్సులలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి...









**కబురు న్యూస్,నిజామాబాద్, ఏప్రిల్ 20 :** రైతులకు వారి భూములపై సమగ్ర హక్కులు కల్పించాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం భూ భారతి (నూతన ఆర్.ఓ.ఆర్) – 2025 చట్టాన్ని తెచ్చిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పష్టం చేశారు. ముఖ్యంగా ధరణి ద్వారా పరిష్కారానికి అవకాశం లేకుండాపోయిన అనేక సమస్యలకు భూభారతి కొత్త చట్టం పరిష్కారం కల్పిస్తుందని అన్నారు.ఈ మేరకు రైతులకు వెసులుబాటు కల్పిస్తూ,కీలక అంశాలను కొత్త ఆర్ ఓ ఆర్ చట్టంలో పొందుపర్చారని సూచించారు.భూ భారతి చట్టంపై ఆదివారం ఆలూర్,డొంకేశ్వర్ మండల కేంద్రాలలో అవగాహన సదస్సులు నిర్వహించారు.కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు,అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఒక్కో అంశం వారీగా రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పెండింగ్ లో ఉన్న సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. దీనికి సంబంధించిన మార్గదర్శకాలు త్వరలో జారీ కానున్నాయని అన్నారు. 2014 జూన్ 2వ తేదీ కంటే ముందు గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయ భూమిని సాధాబైనామా ద్వారా కొనుగోలు చేసి, గడిచిన పుష్కర కాలంగా అనుభవంలో ఉంటూ, 2020 అక్టోబర్ 12 నుండి నవంబర్ 10వ తేదీ మధ్య కాలంలో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులను ఆర్డీఓ లు విచారణ చేసి,అర్హత కలిగిన వారి సాధాబైనామాలను క్రమబద్ధీకరిస్తారని తెలిపారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేనివి క్రమబద్ధీకరణ చేసే నాటికి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని అన్నారు.హక్కుల రికార్డులు, భూమి వివరాలను నమోదు చేసి పాస్ బుక్ జారీ చేస్తారని వివరించారు.ధరణిలో సాధాబైనామా క్రమబద్ధీకరణకు అవకాశం ఉండేది కాదన్నారు.ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు.భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాది కాలంలోపు దరఖాస్తు చేసుకోవాలని,ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి,జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని అన్నారు.దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్ స్థాయిలో అప్పీల్ చేసుకోవచ్చని, అక్కడ కూడా సంతృప్తి చెందకపోతే ల్యాండ్ ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఇదివరకు అప్పీల్ వ్యవస్థ ఉండేది కాదని, భూ వివాదాలపై సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు.దీనివల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గమనించిన ప్రభుత్వం,అధికారుల స్థాయిలోనే సమస్యలకు పరిష్కారం లభించాలనే ఉద్దేశ్యంతో రెవెన్యూ కోర్టులను భూభారతి చట్టం ద్వారా పునరుద్ధరించిందని తెలిపారు.చిన్న,సన్నకారు, పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని తెలిపారు.భూమి మ్యూటేషన్ కోసం అర్జీలు అందించవచ్చని, భూభారతి పోర్టల్ లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు.వారసత్వ ఒప్పంద పత్రం,వీలునామా కాపీ,నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని,ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు.గడువు లోపు పరిష్కరించకపోతే దానంతటఅదే మ్యూటేషన్ జరిగిపోతుందని అన్నారు.వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు.కొనుగోలు, దానం,తనఖా,బదిలీ,భాగం పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు.300 రూపాయల ఫీజుతో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు.ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి,ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు.ఆధార్ కార్డు తరహాలోనే భూమికి సంబంధించిన వివరాలతో రైతులకు భూదార్ సంఖ్యను కేటాయిస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పడుతుందని అన్నారు.భూ భారతి చట్టంపై రైతులు వెలిబుచ్చిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు.ఈ సదస్సులలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్,స్థానిక అధికారులు,మార్కెట్ కమిటీలు,సొసైటీల చైర్మన్ లు,రైతులు పాల్గొన్నారు.

# భాషా పండితుల కోరిక కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరింది

– ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్...



**కబురు న్యూస్,నిజామాబాద్ ఏప్రిల్ 20 :** భాషా పండితుల 30 సంవత్సరాల కోరిక నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరిందని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు.నిజామాబాద్ పట్టణంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రూప్ టీజీ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వ పండితుల కృతజ్ఞత సభ నిర్వహిమచారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.అనంతరం షబ్బీర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీఖున జీతాలు ఇస్తున్నాం అని తెలిపారు.గత ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టిన ఎంతో కష్టపడి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇచ్చామని,రాష్ట్రంలో నేటి వరకు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసామని తెలిపారు.రాబోయే విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచే బాధ్యత ఉపాధ్యాయులదే అని వారికి నాయకుల సహకారం ఉంటుందని తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి సహకారం అందించి విద్య కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఈ విషయం ప్రజల్లో తీసుకెళ్లాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుమల కాంతి క్రిష్ణ, జిల్లా అధ్యక్షులు జమిలుల్లా,ప్రధాన కార్యదర్శి కె.వి.రమణాచారి,రాష్ట్ర కో శాధికారి బిక్షపతి, సహాధ్యక్షులు శర్మ, లక్ష్మీనారాయణ,ఘనపురం దేవేంధర్, గంట్యాల ప్రసాద్,నాగమణి,శాలి అరుణోదయ, సతీష్,కుమార్ వ్యాస్,మక్బూల్ హుస్సెన్,వివిధ జిల్లాల బాధ్యులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల జిల్లా విస్తృతస్థాయి సదస్సును జయప్రదం చేయండి

**– సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్**

**కబురు న్యూస్, హుజురాబాద్ ఏప్రిల్ 20**

హుజురాబాద్ మండల కేంద్రంలో సీఐటీయూ హమాలి యూనియన్ కార్యాలయంలో జరిగిన, తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా కమిటీ సమావేశం రాచర్ల మల్లేశం అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, పత్రిక ప్రకటనలు మీడియా ప్రెస్మీట్ల వరకే పరిమితం కాకుండా, పంచాయతీ కార్మికులందరికీ నేరుగా గ్రీన్ ఛానల్ ద్వారా ప్రభుత్వమే జీతాలు చెల్లించాలని, ఆ లోపు పెండింగ్ ఉన్న జీతాలను వెంటనే అన్ని గ్రామాలలో చెల్లించాలని, ఆన్లైన్లో పేర్లు నమోదు లేని కార్మికుల పేర్లు వెంటనే నమోదు చేయాలని వారికి కూడా 9,500/ వేతనం ఇవ్వాలని, ప్రతి కార్మికుడికి పిఎఫ్ ఈఎస్ఐ





సదుపాయం అందించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ కింద 60 సంవత్సరాలు నిండిన కార్మికునికి 5 లక్షల రూపాయలు అందించాలని, మల్టీపర్పస్ 51 జీవోను రద్దు చేసి కేటగిర్లవారిగనే పనులు చేపించాలని, ఈ లోపు పంచాయతీ కార్మికులందరి రెండో పి ఆర్ సి పరిధిలోకి తీసుకురావాలని కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణహించాలని తదితర డిమాండ్ల సాధన కోసం దశలవారీగా పోరాటం నిర్వహిస్తామని అందులో భాగంగానే ఈ నెల 30వ తేదీన జిల్లా సిఐటియు కార్యాలయం ముకుందలాల్ మిశ్రా భవన్ కోతి రాంపూర్ లో జిల్లా విస్తృతస్థాయి సదస్సు నిర్వహిస్తున్నామని దానికి ప్రతి గ్రామం నుండి కార్మికులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కోశాధికారి ఎన్డీగా రవీందర్రావు, జిల్లా ఉపాధ్యక్షులు కాశిపాక శంకర్, జిల్లా సహాయ కార్యదర్శి మహంకాళి కొమరయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎలుకపల్లి సారయ్య, వడ్లూరి లక్ష్మీనారాయణ, కొత్తూరు మల్లయ్య, బండ సమ్మయ్య, గుగ్గిల రాములు, ఉమ్మడి శ్రీకాంత్, గరిగంటి రవి, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రజా పార్క్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎం

**కబురు న్యూస్, గోదావరిఖని ఏప్రిల్ 20:**

గోదావరిఖని తిలక్ నగర్ డౌన్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వద్ద సింగరేణి ప్రజా పార్క్ ను రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, రామగుండం ఏరియా 1 జిఎం డి.లలిత్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పార్కులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ తిలక్ నగర్ కాలనీ వాసుల కోరిక మేరకు సింగరేణి రామగుండం ఏరియా-1 ఆధ్వర్యంలో సుమారు 25 లక్షల వ్యయంతో సింగరేణి ద్వారా సింగరేణి ప్రజా పార్కును 3నెలలలో



తక్కువ కాలంలో ఏర్పాటు చేసుకోవటం జరిగిందని అన్నారు. దీని ద్వారా కాలనీలలో ఒక మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాడుతుందని అన్నారు. అదేవిధంగా రామగుండం ఇండస్ట్రియల్ ఏరియా కాబట్టి గోదావరిఖని సింగరేణి నగరాన్ని మహానగరంగా తీర్చిదిద్దే ఉద్దేశంతో గోదావరిఖని నగర అభివృద్దే ధ్యేయంగా సింగరేణి మరియు రామగుండం కార్పొరేషన్ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి పనులను చేపట్టామని అన్నారు. సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో సింగరేణి సి.యస్.ఆర్ నిధులచే అనేక అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఒటు జిఏం గోపాల్ సింగ్, డిజీఎం పర్సనల్ కిరణ్ బాబు, డిజిఎం ఫారెస్ట్ కర్ణ, డిజిఎం ఏరియా వర్క్ షాప్ జితేందర్ సింగ్, ఎస్.సి సివిల్ వర ప్రసాద్, సీనియర్ పిఓ హనుమంతరావు, నాయకులు మహంకాళీ స్వామీ, బొంతల రాజేష్, పెద్దెల్లి ప్రకాష్, ముస్తఫా, పొలసాని శ్రీనివాస్, ఏరియా సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పదవతగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**– శిశుమందిరాలు మన సంస్కృతికి పునాదులు**
**–మా గురువుల సేవలు మరువలేనివి – పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో విద్యార్థుల మధుర స్మృతులు**

**కబురు న్యూస్,జమ్మికుంట ఏప్రిల్ 20**

జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో 1999 - 2000 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు ఆదివారం రోజు పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజు ఇలా మా పాఠశాలలో కలవడం, మా పూర్వాచార్యులైనటువంటి క్రీ: శే: కనబోయిన కొమురయ్య , జూపాక రవీంద్ర చారి, పలకల రమేష్ రెడ్డి లు మా మధ్యలో లేకపోవడం మాకు ఎంతో బాధగా ఉందని మా జీవిత ఆశయాలకు



అనుగుణంగా మాకు విద్యను బోధించి మమ్మల్ని ఒక స్థాయిలో ఉంచినటువంటి ఆచార్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసున్నము అన్నారు. ఎన్ని సంవత్సరాలు అయినా కూడా మా పాఠశాలను మరువ లేకుండా పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని విద్యార్థిని విద్యార్థులు పేర్కొన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులకు పాఠశాలలో చదువు చెప్పిన ఆచారైతులను శాలువ మోమెంటో లతో సన్మానం చేయడం జరిగింది. తమ భవిష్యత్తుకు పునాదులు వేసిన పాఠశాలకు ఒక కంప్యూటర్ మరియు ప్రింటర్ ను పూర్వ విద్యార్థులు బహుకరించారు. ఈ కార్యక్రమం లో 40 మంది పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతీ విద్యాపీఠం జిల్లా కార్యదర్శి తేళ్ళ రాజమౌళి, పాఠశాల సమితి అధ్యక్షులు ఆవాల రాజిరెడ్డి , కార్యదర్శి ఆకుల రాజేందర్ , ప్రబంధకారిణి అధ్యక్షులు శీలం శ్రీనివాస్, కార్యదర్శి దాసరి రవీందర్ , పూర్వ ఆచార్యులు బుర్ర శివయ్య , చెరుకు సోమయ్య , డింగరి రవికుమార్ , అకినపల్లి వీరప్రసాద్ , శ్రీనివాస్, దూడం సాంబయ్య, చందుపట్ల నాగయ్య , వెంకటేశ్వర్లు పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ , పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# 1458 రోజులుగా పేదలకు అన్నదాన కార్యక్రమం

**– మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

**కబురు న్యూస్, వేములవాడ ఏప్రిల్ 20**

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1458 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా అదివారం రోజున లక్ష్మీగణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద ఉన్న పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా చిన్నారి.మారం అద్వైత, మారం ప్రశాంత్, సౌమ్య దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వర రావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు




శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని లేదా ట్రస్టు ఫోన్.




నం.92469 39388 ద్వారా సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, వొడ్యాల వేణు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పొలాస రాజేందర్, కోట్ల ప్రమీల, వొడ్యాల సౌమ్య శీరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి కరపత్రాల ఆవిష్కరణ...



**కబురు న్యూస్,బోధన్ ఏప్రిల్ 20..**

బోధన్ పట్టణంలోని తాలూకా రైస్ మిల్ అసోసియేషన్ భవనంలో ఆదివారం ఎస్సి, ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ బోధన్ డివిజన్ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎస్సి, ఎస్టీ హక్కులు పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఈశ్వర్ మాట్లాడుతూ ఏప్రిల్ 30న బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించే మహనీయులు డా. బి.ఆర్ అంబేద్కర్, జ్యోతి భాపులే, బాబు జగజీవన్ రామ్ ల జయంతిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహనీయుల జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా డా.జెబి రాజు దళిత సేన, అధ్యక్షులు, ప్రోపెసర్ గాలి వినోద్ కుమార్, డి జేఏసీ,చైర్మన్,ప్రొపెసర్ ప్రసన్న హరికృష్ణ, గజ్జల అశోక్ కళాబృందం, నాగపూర్ నుండి అంజలీ భారతి, గౌతంభలేరావు గార్ల అమ్మా సామ్నా కార్యక్రమాలతో పాటు సాయంత్రం 4 గంటలకు భారీ ర్యాలీ ఉంటుదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి, ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ డివిజన్ కో కన్వీనర్లు రవి, పాండు, దేవేందర్ సలహాదారులు వెంకటి, సూర్యకాంత్, కోశాధికారి శ్రవణ్ కుమార్, ఆయా మండలాల అధ్యక్షులు శ్యామ్, కారం స్వామి, రాహుల్, భీమ్ రావు, ఇందూర్ సాయిలు, గౌతంకుమార్, చరణ్, సాగర్, సురేందర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదానికి గురైన డంపింగ్ యార్డు ను పరిశీలించిన సబ్ కలెక్టర్...





**కబురు న్యూస్,బోధన్ ఏప్రిల్ 20..**

బోధన్ పట్టణ శివారులోని పాండుఫారం లో గల మున్సిపల్ డంపింగ్ యార్డు ను సబ్ కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించారు. డంపింగ్ యార్డు అగ్నికి ఆహుతైన విషయం తెలుసుకున్న సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఆదివారం మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణతో కలిసి డంపింగ్ యార్డు ను పరిశీలించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని సిబ్బందికి తగు సూచనలు చేశారు. అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# చదరంగం క్రీడలో గెలిచిన వారికి నగదు బహుమతి అందజేత

**కబురు న్యూస్,ఏర్గట్ల,ఏప్రిల్ 20 :**

మండల కేంద్రంలో ఏర్గట్లలో స్థానిక యువకులు మెరుగు అనిల్, సంగేమ్ అజయ్ చెస్ గంబిట్ క్లాస్ టోర్నమెంట్ ను ఆదివారం నిర్వహించారు.చదరంగం క్రీడా నిర్వాహకులు మెరుగు అనిల్,సంగెం అజయ్,మొదటి



బహుమతి ప్రదాత నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివకుమార్ రూ.5000లు,ద్వితీయ బహుమతి కుశ అనిల్ రూ.2500లు అందజేశారు.మొదటి బహుమతి విన్నర్ ఘనపురం రక్షిత్,రెండవ బహుమతి మెరుగు అనిల్

స్థానిక యువకులు ఇద్దరు గెలుచుకున్నారు.టోర్నమెంట్ లో సుమారు 50 మంది సభ్యులు పాల్గొన్నారు.

# ఉత్తమ వైస్ చైర్మన్ గా జిలకర్ విజయానంద్

**– జేసీఐ ఇండియా అలుమ్ని జాతీయ వైస్ చైర్మన్ జైకుమార్ చే ప్రశంసా పత్రం...**


**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,ఏప్రిల్ 20 :**

జేసీఐ ఇండియా అలుమ్ని జాతీయ వైస్ చైర్మన్ జైకుమార్ అధికార పర్యటనలో భాగంగా జోన్ 12వ సమావేశం హైదరాబాద్ లో ఒక హోటల్ లో నిర్వహించారు.2025 కార్యక్రమాల వివరాలు,తదిర అంశాలపైన సమావేశం



నిర్వహించారు.దీనిలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరచిన వారిని జాతీయ వైస్ చైర్మన్ జైకుమార్ ప్రశంస పత్రాలు అందచేశారు.జిల్కార్ విజయానంద్ కు మంచి కార్యక్రమాలు నిర్వహించినందుకు ఉత్తమ వైస్ చైర్మన్ గా ప్రశంస పత్రం అందజేశారు.ఈ కార్యక్రమం లో జోన్ చైర్మన్ డీవీఎస్ పీ గుప్తా,జాతీయ,జోన్ అధికారులు మనోజ్,వినయ్ మెహతా,ప్రశాంత్,నవీన్ చావ్లా, శ్యాంసుందర్,శ్రీనివాస్,రాధాకృష్ణ,విశాఖ మాశంకర్,మాజెట్టి నవీన్ సభ్యులు పాల్గొన్నారు.

# శాలపల్లి ఇంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా శ్రీధర్



**కబురు న్యూస్, హుజురాబాద్ ఏప్రిల్ 20:**
హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ అధ్యక్షతన హుజురాబాద్ మండలంలోని శాలపల్లి-ఇంద్రానగర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా గద్దల శ్రీధర్ ని నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా మండల ప్రెసిడెంట్ పుల్ల రాధ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి మిడిదొడ్డి రాజు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉమాపతి రావు తునికి రవి బండారి సదానందం గ్రామ నాయకులు జయరాజ్ శివారెడ్డి స్వరూప విద్యాసాగర్ రెడ్డి బిక్షపతి మహేందర్ శ్రీను అనిల్ నారాయణ రమేష్ దామోదర్ సంపత్ ఐలయ్య ఓదెలు తదితరులు పాల్గొన్నడం జరిగింది

# వడగాలుల వల్ల ఇంటి కప్పు రేకులు కూలిపోయిన షెడ్డు.

- నిరుపేద కుటుంబానికి చెందిన గుండేటి సరిత.. పెద్ద పాపయ్య పల్లి.
- ఆ నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి.?
- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వోడితల ప్రణవ్ చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి.



**కబురు న్యూస్, హుజురాబాద్ , ఏప్రిల్ 20:**
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని పెద్ద పాపయ్య పల్లి గ్రామానికి చెందిన గుండేటి సరిత-శివ ఇంటి కప్పు ఇటీవల అకాలగాలి వాన బీభత్సవానికి ఆ ఊరిలోని నిరుపేద కుటుంబానికి చెందిన గుండేటి సరిత -శివ ఇంటి పై కప్పు రేకులు మొత్తం పగిలి పోవడతో ఆ నీరు పేద కుటుంబం రోడ్డును పడాల్సి వచ్చింది. వారు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. కాబట్టి ఈ నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, గ్రామ ప్రజల తరపున, ప్రభుత్వం తరుపున, అధికారుల తరపున హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్ చొరవ తీసుకొని వీరికి ప్రభుత్వం తరపున ఈ నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించ గలరని వేడుకుంటున్నాము.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి గాయాలు

**కబురు న్యూస్,జమ్మికుంట ఏప్రిల్ 20:**
జమ్మికుంట పట్టణం లో మరో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.
హుజురాబాద్ నుంచి జమ్మికుంట వైపు వస్తున్న ఆర్ టి సి 02 %z% 0334 గల బస్సు జమ్మికుంట పరిధిలోని మారుతినగర్ పాలకేంద్రం వద్ద ఆగగా వెనుక నుంచి వేగం తో ద్విచక్ర వాహనం ఆగివున్న బస్సును డి కొట్టినంది. ద్విచక్ర వాహనదారునికి తీవ్ర గాయాలు కాగా చల్లపల్లి, ఇందిరానగర్ గ్రామా ఉచిత అంబులెన్సు లో జమ్మికుంట లోని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి వుంది .



# మల్లంలో దారుణం.. గ్రామం నుంచి దళితుల బహిష్కరణ..



కాకినాడ జిల్లా పిఠాపురం మండలం మల్లం గ్రామంలో దళితులపై గ్రామ బహిష్కరణ విధిస్తూ అగ్రవర్ణాల కుల పెద్దలు హుకుం జారీ చేశారు. గ్రామంలో ఉన్న షాపులు, హెూటళ్లలో ఏ విధమైన వస్తువులను దళితులకు విక్రయించొద్దని ఆదేశించడం కలకలం రేపుతోంది. ఈనెల 16న గ్రామంలో అగ్రవర్ణానికి చెందిన వారి ఇంటి దగ్గర కరెంటు పని చేస్తూ విద్యుత్ ఘాతానికి గురై పల్లపు సురేష్ అనే వ్యక్తి మృతి చెందాడు. పల్లపు సురేష్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ మల్లం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద దళితులు ధర్నా చేశారు. చనిపోయిన వ్యక్తి కుటుంబానికి నష్టపరిహారంగా సుమారు 2 లక్షల 75 వేల రూపాయలు ఇచ్చేందుకు అంగీకరించారు. అయితే తాము చేయని తప్పుకి నష్టపరిహారం ఎందుకు చెల్లించాలంటూ అగ్రవర్ణాల పెద్దలు సమావేశమయ్యారు. దళితులను దూరం పెట్టాలని నిర్ణయించారు. వారికి ఏ విధమైన వస్తువులను విక్రయించరాదంటూ అగ్రవర్ణాలు తీర్మానించాయి. ఆదేశాలు పాటించని వారిపై కూడా చర్యలు తీసుకుంటామని వ్యాపారులకు హెచ్చరించారు. దీంతో దళితులకు ఏ విధమైన వస్తువులను, తినుబండారాలను అమ్మకుండా షాపులు యజమానులు అమానుషంగా ప్రవర్తించారు.

# జమ్మికుంట పట్టణంలో ఫ్లైఓవర్ పై నిత్యం ఏదో యాక్సిడెంట్

- ఆర్ అండ్ బి అధికారులు సిగ్నల్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు

**కబురు న్యూస్, జమ్మికుంట ఏప్రిల్ 20:**
జమ్మికుంట ఫై ఓవర్ బ్రిడ్జి పై నుండి నిత్యం పలు రూట్లలో వెళ్ళు ప్రయాణికులు వాహనదారులకు ప్రయాణికులు అవగాహన లేకుండా కార్లు బైకులు ట్రాక్టర్లు లారీలు అధిక వేగంతో ప్రయాణిస్తున్నారు ఇందుకుగాను నిత్యం ఏదో ఒక యాక్సిడెంట్ రూపంలో సంఘటనలు జరుగుతూ ప్రజలు మరణిస్తున్నారు, ప్రతిరోజు ఒక్క యాక్సిడెంట్ అయిన జమ్మికుంట ఫ్లైఓవర్ బ్రిడ్జిపై నుండి వెళ్లాలంటే మృత్యువు ఏ రూపంలో వస్తుందో అని ప్రయాణికులు



భయపడుతున్నారు. కారణం వాహనదారులకు అనుభవం అవగాహన లేకపోవడమే.మధ్యాహ్నం 12 గంటల సమయంలో జమ్మికుంటకు వస్తున్న కారు రాంగ్ రూట్లోవచ్చి కొత్తపల్లి వైపు వెళ్తున్న ఆటోను ఢీకొట్టడంతో ఆటో డ్రైవర్కు భుజానికి తీవ్ర గాయం అయింది. ఇందుకు కారణం కారురాంగ్ రూట్లో రావడమే ఇటువంటి యాక్సిడెంట్లను దృష్టిలోపెట్టుకొని అధికారులు పోలీసులు వాహనదారులపై ఒక




కన్నేసిరాంగ్ రూట్లో వెళ్లే వారికి చలాన్లు విధిస్తూ అధిక స్పీడుతోప్రయాణికులను భయాందోళనలకు గురి చేస్తున్న ఇసుక ట్రాక్టర్లను మినీ టిప్పర్ల అయితే అదుపు హద్దు లేకుండా పోతుంది సైతం ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై ఒక పోలీసును ఏర్పాటు చేసిప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలనిప్రజలు ప్రయాణికులు వాపోతున్నారు

# రామన్నపల్లిలో "జన వికాస" చలివేంద్రం ఏర్పాటు

**కబురు న్యూస్, జమ్మికుంట ఏప్రిల్ 20**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు రామన్నపల్లె లో ఆదివారం చలివేంద్రాన్ని ఇదే గ్రామానికి చెందిన బోనగిరి జ్యోతి- శ్రీనివాసుల సౌజన్యంతో ఏర్పాటు చేశారు.బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన ఈ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రాధమిక సహకార సంఘం వైస్ చైర్మన్ మేడిపల్లి మొగిలి మాట్లాడుతూ బాలవికాస చేస్తున్న సేవలను అభినందించారు.బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, తాజా మాజీ కౌన్సిలర్ మేడిపల్లి రవిలు మాట్లాడుతూ బాటసారుల దాహార్తిని తీర్చడానికి ముందుకు వచ్చిన బాలవికాస స్వచ్ఛంద




సేవా సంస్థ నిర్వాహకులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పాల్గొనాలని వారు కోరారు. తమ వంతుగా కూడా తోడ్పాటు అందిస్తామని వారు



తెలిపారు.ఈ కార్యక్రమంలో బంటు శిరీష, కొలకాని రజిత, మేడిపల్లి రాజేశ్వరి, రేండ్ల హేమలత, పూరెల్ల లావణ్య, జమున, గుమ్మడి సుభద్ర, పర్వత అక్షిత, బొనగిరి ప్రశాంత్, రాకేష్, రేండ్ల రాకేష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# ఎలాంటి విరాళాలు లేకుండా నిర్మిస్తున్న తొలి సత్రం కొమురవెల్లి మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్రం

**కబురు న్యూస్,కొమురవెల్లి ఏప్రిల్ 20:**
విరాళం లేకుండా నిర్మిస్తున్న తెలంగాణలో తొలి సత్రం:
డా. ఉప్పు రవీందర్ పటేల్ ఆధ్వర్యంలో గొప్ప సేవా ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఒక వినూత్నమైన సేవా ప్రాజెక్టుగా, "శ్రీ మల్లికార్జున స్వామి అఖిల భారత మున్నూరు కాపు నిత్య అన్నప్రసాద సత్రం" అభివృద్ధి చెందుతోంది. ఈ సత్రం ప్రత్యేకత ఏమిటంటే %-% దీనికి ఒక రూపాయి కూడా విరాళాలు తీసుకోలేదు.ఈ మహత్కార్యానికి మానవతావాది, సామాజిక సేవా దృక్పథంతో అంకితమైన డాక్టర్ ఉప్పు రవీందర్ పటేల్ గారు స్వయంగా తన సొంత రూపాయలతో నిర్మాణాన్ని వేగవంతంగా కొనసాగిస్తున్నారు.ఈ ప్రాజెక్ట్ మొత్తం వ్యయం సుమారు రూ. 7.75 కోట్లు, అందులో భూమి ఖర్చు రూ. 1.25 కోట్లు. ప్రతి ఫ్లోర్‌కు 5100 స్క్వేర్ ఫీట్స్ విస్తీర్ణంతో ఐదు అంతస్థులు నిర్మించబడుతున్నాయి.

**సత్రం ఫ్లోర్ ప్లాన్:**
ఫస్ట్ ఫ్లోర్: ఉచిత అన్నదానం, అవేర్‌నెస్, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్
సెకండ్ ఫ్లోర్: A/C banquet హాల్, మినీ ఫంక్షన్ హాల్
మూడవ & నాలుగో ఫ్లోర్: సత్ర భవన గదులు (మొత్తం 40 గదులు)
ఐదవ ఫ్లోర్: యోగ, మెడిటేషన్, కల్చరల్ ప్రోగ్రామ్స్, హెల్త్ క్యాంప్స్
మా యొక్క ట్రస్టుకు సి.ఎస్.ఆర్ ఫండ్స్ కు ఎలిజిబులిటీ ఉంది సంబంధించిన పూర్తి డాక్యుమెంట్లు అనగా సొసైటీ ట్రస్ట్ డిడి 12a 80g
సి ఎస్ ఆర్ సర్టిఫికెట్ .పాన్ కార్డ్ .బైలాక్ కాపి .
బ్యాంక్ స్టేట్మెంట్ .ఆర్డిట్ రిపోర్ట్ .సి ఎస్ ఆర్ గైడ్లెన్స్ ప్రకారము అన్ని డాక్యుమెంట్లు .మా యొక్క ట్రస్ట్ కు ఉంది గనుక దయచేసి సి ఎస్ ఆర్ ఇండియాలో ఉండబడే కంపెనీలు మమ్మల్ని ప్రోత్సహించాలని
మీ వంతు ఆర్థిక.సహాయ సహకారాలు మా యొక్క ఆర్ సి సి కల్చరల్ బిల్డింగ్ యోగ మెడిటేషన్ .కొరకు










మీ యొక్క సి ఎస్ ఆర్ ఫండ్స్ ఇవ్వగలరని మా యొక్క విన్నపం ఈ సత్రం ద్వారా ప్రతి రోజూ వేలాదిమంది భక్తులకు ఉచిత భోజనం, వసతి అందించబడుతుంది. అదే విధంగా అనాధ పిల్లలు, వృద్ధులు, నిరుపేదలకు ప్రత్యేక సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి.

**డా. ఉప్పు రవీందర్ పటేల్ సేవా పునాది:**
వీరు గత 20 సంవత్సరాలుగా అనేక సేవా సంస్థలకు అధ్వర్యం వహిస్తూ సేవలందిస్తున్నారు. ముఖ్యంగా:
వేద రూరల్ పీపుల్ ఎడ్యుకేషన్ & వెల్ఫేర్ అసోసియేషన్
వేద చారిటబుల్ ట్రస్ట్
సామసిక్స్ టీవీ న్యూస్ ఛానెల్ (చైర్మన్)
తెలంగాణ చరిత్ర డైలీ (ఎడిటర్ - తెలుగు, ఇంగ్లీష్)
తెలంగాణ ఆల్ మీడియా ప్రెస్ అసోసియేషన్ (నేషనల్ ప్రెసిడెంట్)

వీరి సేవలకు గుర్తింపుగా 200కి పైగా జాతీయ, అంతర్జాతీయ అవార్డులు లభించాయి. ముఖ్యంగా డా. బీఆర్ అంబేద్కర్ అవార్డు, మహాత్మా జ్యోతిబా పూలే అవార్డు, డాక్టర్ రేటు అవార్డు తదితర పురస్కారాలు పొందారు.

**ముఖ్య వాక్యం:**
"సేవలోనే సంతృప్తి ఉంది. అన్నదానమే మిన్న. మానవసేవే మాధవసేవ."
**- డా. ఉప్పు రవీందర్ పటేల్**

ఈ విశిష్ట సేవా ప్రాజెక్టు 2025 చివరి నాటికి ప్రారంభోత్సవానికి సిద్ధమవుతుందని అంచనా. భవిష్యత్తులో ఇది శాశ్వతంగా ఉచితంగా సేవలందించే కేంద్రంగా మారనుంది.

మరింత సమాచారం కోసం సంప్రదించండి:
**డా. ఉప్పు రవీందర్ పటేల్**
చైర్మన్ -శ్రీ మల్లికార్జున స్వామి మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్రం చారిటబుల్ ట్రస్ట్ కొమురవెల్లి తెలంగాణ రాష్ట్రం
వేద రూరల్ పీపుల్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం
వేద చారిటబుల్ ట్రస్ట్ తెలంగాణ రాష్ట్రం
మొబైల్: 95812 33330

# జబ్బులన్నీ పారిపోవాలంటే ఈ టీ తాగాల్సిందే..! మామూలు టీ కాదు ఇది.. ఆరోగ్యానికి సూపర్ టానిక్

దాల్చిన చెక్క టీ తయారు చేయడం చాలా సులభం. ఒక చిన్న పాత్రలో నీటిని తీసుకుని దాన్ని మరిగించండి. నీరు మరిగిన తర్వాత దాల్చిన చెక్క పొడిని దానిలో వేసి సన్న మంటపై 5-10 నిమిషాలు మరిగించాలి. మరొక ముఖ్యమైన అంశం ఏమిటంటే ఎక్కువ సమయం పెట్టడం ద్వారా టీ ఆవిరైపోతుంది.. కాబట్టి 10 నిమిషాలకే సరిపోతుంది. తరువాత ఈ టీని వడకట్టి దానిలో తేనె లేదా బెల్లం చేర్చడం ద్వారా రుచి పెరుగుతుంది. ఇంకా కొద్దిగా నిమ్మరసం కూడా కలుపుకుంటే రుచి మరింత మెరుగుపడుతుంది.దాల్చిన చెక్క ఆరోగ్యకరమైనది ప్రతిరోజు అలవాటుగా చేసుకోవడం వల్ల మన శరీరానికి అనేక లాభాలను అందిస్తుంది. ఇందులో ఉన్న పోషకాలు, ఆహార తత్వాలు శరీరంలోని అనేక వ్యాధుల నివారణలో భాగంగా ఉంటాయి.దాల్చిన చెక్కలో విటమిన్ %జు%, యాంటీఆక్సిడెంట్లు అనేక ఇతర పోషకాలు ఉంటాయి.. ఇవి మన జ్ఞాపకశక్తిని పెంచుతాయి. అనేక పరిశోధనలు, అధ్యయనాలు కూడా ఈ అంశాన్ని నిరూపించాయి.
దాల్చిన చెక్కలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి శరీరంలోని అనేక రకాల ఇన్ఫెక్షన్లను నివారించడంలో సహాయపడతాయి. ఇది మీ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది.దాల్చిన చెక్క గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి గుండె సంబంధిత అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.దాల్చిన చెక్క శరీరంలోని హజ్మా ప్రక్రియను సమతుల్యంగా ఉంచుతుంది. ఇది జీర్ణం వ్యవస్థను బలోపేతం చేస్తుంది.. జీర్ణ సంబంధిత సమస్యలు లేకుండా ఉండటానికి సహాయపడుతుంది.పుష్కలమైన ఫైబర్, యాంటీఆక్సిడెంట్లతో కూడిన దాల్చిన చెక్క శరీర బరువును అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది.

# విరుచుకుపడ్డ రోహిత్, సూర్య..

# చెన్నై చిత్తు..ముంబయి హ్యాట్రిక్ విజయం

**కబురు క్రీడలు ఏప్రిల్ 20:**
ఐపీఎల్ 18 లో ముంబయి ఇండియన్స్ కు హ్యాట్రిక్ విజయం. చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత సీఎస్కే నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ముంబయి 15.4 ఓవర్లలో కేవలం ఒక వికెట్ కోల్పోయి ఛేదించింది. రోహిత్ శర్మ (76లి), సూర్యకుమార్ యాదవ్ (68లి) అర్ధశతకాలతో విరుచుకుపడ్డారు. వీరి ధాటికి 177 పరుగుల లక్ష్యం చిన్నబోయింది. ముంబయికిది నాలుగో విజయం కాగా, చెన్నైకిది ఆరో ఓటమి.

తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన చెన్నై.. రవీంద్ర జడేజా (53*), శివమ్ దూబే (50) హాఫ్ సెంచరీలతో చెలరేగడంతో నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసింది. నాలుగో ఓవర్ తొలి బంతికే రచిన్ రవీంద్ర (5) పెవిలియన్ చేరాడు. అశ్వనీ కుమార్ బౌలింగ్‌లో కీపర్ రికెల్‌టన్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. గాయం కారణంగా రుతురాజ్ గైక్వాడ్ మ్యాచ్‌కు దూరం కావడంతో అతడి స్థానంలో బరిలోకి దిగిన 17 ఏళ్ల ఆయూష్ మాత్రే (32: 15 బంతుల్లో 4 ఫోర్లు 2 సిక్స్‌లు) భారీ షాట్లతో అలరించాడు. అయితే ఏడో ఓవర్ చివరి బంతికి చాహర్ బౌలింగ్‌లో శాంట్నర్‌కు చిక్కాడు. ఆ తర్వాత శాంట్నర్ బౌలింగ్‌లో





షేక్ రషీద్ (19) స్టంపౌట్ అయ్యాడు.అనంతరం జడేజా, శివమ్ దూబే కలిసి ఇన్నింగ్స్‌ను నిర్మించారు. దూకుడుగా ఆడిన దూబే 30 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అశ్వినీ కుమార్ వేసిన 16 ఓవర్లో 24 పరుగులు వచ్చాయి. ఆ ఓవర్‌లో దూబే రెండు సిక్స్‌లు, జడేజా ఓ ఫోర్, సిక్స్ బాదారు. అనంతరం బుమ్రా వేసిన 16.2 ఓవర్‌కు భారీ షాట్ ఆడిన దూబే విల్ జాక్స్‌కు క్యాచ్ ఇచ్చాడు. కెప్టెన్ ధోనీని కూడా బుమ్రానే ఔట్ చేశాడు. చివరి ఓవర్‌లో జడేజా అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ముంబయి బౌలర్లలో బుమ్రా రెండు, దీపక్ చాహర్, అశ్వనీ కుమార్, శాంట్నర్ తలో వికెట్ తీశారు.



# ఐపీఎల్‌లో రోబో డాగ్ సందడి.. దీని పేరెంటో తెలుసా?

**కబురు క్రీడలు ఏప్రిల్ 20:**
ప్రస్తుతం ఐపీఎల్ 18 సీజన్‌లో రోబో డాగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. మ్యాచ్ టాస్ సందర్భంగా కెప్టెన్లతోపాటు గ్రౌండ్లో దీని సందడి మామూలుగా లేదు. ఆటగాళ్ల వద్దకు వెళ్లడం, వారికి షేక్ హ్యాండ్ ఇస్తుండడంతో అంతా దీని చేష్టలను ఉత్సాహంగా గమనిస్తున్నారు. పలు జట్ల ఆటగాళ్లు సరదగా దీంతో ఆడుకుంటున్న వీడియోలు ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా ముంబయి, చెన్నై మ్యాచ్ ప్రారంభానికి ముందు దీనికి అధికారికంగా 'చంపక్' గా నామకరణం చేశారు. ఇక ఈ రోబో విషయానికి వస్తే దీని తల ముందు భాగంలో కెమెరా ఉంది. అది నిరంతరం పరిసరాలను గమనిస్తుంటుంది. వీడియో రికార్డింగ్ చేస్తుంది. ఇది వేగంగా నడవగలదు, పరుగెత్తగలదు, జంప్ కూడా చేస్తుంది. ఈ సీజన్ బ్రాడ్‌కాస్టింగ్‌లో ఈ రోబో ప్రస్తుతం భాగమైపోయింది.




# అంతర్జాతీయ అథ్లెటిక్ కోచ్ నాగపురి రమేష్ పై నాడా సస్పెన్షన్ వేటు

**కబురు క్రీడలు ఏప్రిల్ 20:**
ప్రముఖ అంతర్జాతీయ అథ్లెటిక్ కోచ్ నాగపురి రమేష్ పై నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ సస్పెన్షన్ వేటు వేసింది. రమేష్ దగ్గర కోచింగ్ తీసుకున్న ఇద్దరు క్రీడాకారులు డోప్ టెస్ట్ కు నిరాకరించారు. డోప్ టెస్ట్ కు షాంపిల్స్ ఇవ్వకుండా దాటవేశారు. దీంతో వారికి కోచ్ గా ఉన్న నాగపురి రమేష్ పై వేటు పడింది. రమేష్ కు ద్రోణాచార్య అవార్డు పొందారు.నాగపురి రమేష్ కోచ్ గా అంతర్జాతీయ ప్లేయర్స్ దుతి చంద్, పారా ఒలంపియాన్ జీవంజీ దీప్తి, నందిని వంటి దిగ్గజ క్రీడాకారులను తీర్చిదిద్దారు. డోపింగ్ వ్యవహారంలో నాగపురి రమేష్ తో పాటు మరో ఇద్దరు అసిస్టెంట్ కోచ్ లపైనా సస్పెన్షన్ వేటు పడింది.మరోవైపు క్రీడాకారులు పరాస్ సింఘాల్, పూజారాణి, నలుబోతు షణ్ముగ శ్రీనివాసులు, చెలిమి ప్రతుష, శుభం మహారా, కిరణ్ ,జ్యోతితో సహా ఏడుగురు అథ్లెట్లు డోపింగ్ పరీక్షలను తప్పించుకున్నారనే ఆరోపణలతో సస్పెన్షన్ ఎదుర్కొంటున్నారు. కోచ్ నాగ్‌పురి అథ్లెట్లు పరీక్షలను తప్పించుకోవడానికి సహాయం చేశాడని ఆరోపణలు ఉన్నాయి.రమేష్ నాగ్‌పురి హైదరాబాద్‌లోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కేంద్రంలో పనిచేస్తున్నాడు. 2023లో ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగ్‌పురిని జాతీయ అథ్లెటిక్స్ సమాఖ్య జూనియర్ చీఫ్ కోచ్‌గా నియమించింది. NADA యాంటీ-డోపింగ్ రూల్స్, 2021లోని ఆర్టికల్ 2.9 ప్రకారం అతనిపై సస్పెన్షన్ విధించబడింది.

# అలవోకగా నెగ్గిన ఆర్సీబీ..

# సొంతగడ్డపై పంజాబ్ చిత్తు

**కబురు క్రీడలు ఏప్రిల్ 20:**
**ఐపీఎల్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కీలక విజయాన్ని అందుకుంది. ఆదివారం (ఏప్రిల్ 20) పంజాబ్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. చండీగఢ్ లోని ముల్లన్పూర్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్ లో మొదట బౌలింగ్ లో అదరగొట్టిన ఆర్సీబీ.. ఆ తర్వాత బ్యాటింగ్ లో దుమ్మురేపింది. ఒక మాదిరి లక్ష్య ఛేదనలో దేవదత్ పడిక్కల్ (35 బంతుల్లో 61:5 ఫోర్లు, 4సిక్సర్లు) తో పాటు విరాట్ కోహ్లీ(54 బంతుల్లో 73: 7 ఫోర్లు, ఒక సిక్సర్) హాఫ్ సెంచరీలు చేసి బెంగళూరు విజయంలో కీలక పాత్ర పోషించారు. మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో కేవలం 157 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఛేజింగ్ లో ఆర్సీబీ 18.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 159 పరుగులు చేసి గెలిచింది.**




158 పరుగుల లక్ష్య ఛేదనలో బెంగళూరుకు తొలి ఓవర్ లోనే షాక్ తగిలింది. కేవలం ఒక పరుగే చేసి సాల్ట్ అర్షదీప్ సింగ్ బౌలింగ్ లో ఔటయ్యాడు. అయితే ఆ ఆనందం పంజాబ్ కు ఎంతో సేపు నిలవలేదు. కోహ్లీకి జత కలిసిన పడికల్ ఇన్నింగ్స్ ను ముందుకు తీసుకెళ్లారు. పవర్ ప్లే లో బౌండరీలు బాదుతూ 52 పరుగులు చేశారు. ఆ తర్వాత ఈ జోడీ విజృంభించడంతో ఆర్సీబీ విజయానికి దగ్గరకు వచ్చింది. ఈ క్రమంలో పడికల్ 30 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.

ఓ వైపు కోహ్లీ యాంకర్ ఇన్నింగ్స్ ఆడుతుండగా.. మరో ఎండ్ లో దేవదత్ రెచ్చిపోయి ఆడాడు. చూస్తుండగానే వీరి భాగస్వామ్యం 100 పరుగులు దాటింది. ఈ దశలో 61 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద పడికల్ బౌండరీ వద్ద క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. పడికల్ ఔటయ్యే సమయానికి మ్యాచ్ పూర్తిగా ఆర్సీబీ చేతిలోకి వచ్చింది. పటిదార్ (12), జితేష్ కుమార్ (11) తో కలిసి కోహ్లీ మిగతా లాంఛనాన్ని పూర్తి చేశాడు. 43 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన కోహ్లీ.. 73 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. పంజాబ్ బౌలర్లలో అర్షదీప్ సింగ్, హర్‌ప్రీత్ బ్రార్,చాహల్ తలో వికెట్ తీసుకున్నారు.

టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ నిరాశపరించింది. నిర్ణీత 20 ఓవర్లలో కేవలం 157 పరుగులు మాత్రమే చేయగలిగింది. 33 పరుగులు చేసిన ప్రభ్‌సిమ్రాన్ సింగ్ టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఆర్సీబీ బౌలర్లలో సాయుశ్ శర్మ, కృనాల్ పాండ్య తలో రెండు వికెట్లు పడగొట్టారు. రొమారియో షెపర్డ్ కు ఒక వికెట్ దక్కింది.

# దుబాయ్‌లో క్రికెట్ అకాడమీ.. మంధాన కొత్త ఇన్నింగ్స్ అదిరిపోయేనా..?

**కబురు క్రీడలు ఏప్రిల్ 20:**
భారత మహిళా క్రికెటర్ స్మృతి మంధాన ఆటకు ఫిదా అవ్వని వారుండరు. పవర్ హిట్టింగ్‌తో చెలరేగిపోయే ఈ లెఫ్ట్ హ్యాండర్ కొత్త ఇన్నింగ్స్ మొదలు పెట్టింది. దుబాయ్‌లో క్రికెట్ అకాడమీ ప్రారంభించిందీ స్టార్ క్రికెటర్. లండన్‌కు చెందిన కోచ్ డాన్ భగవతితో కలిసి 'సిటీ క్రికెట్ అకాడమీ'ని తెరిచింది. ప్రపంచ స్థాయి వసతులతో ఏర్పాటు




చేసిన ఈ అకాడమీలో భావి క్రికెట్ తారలను తయారుచేయనుంది.మామూలుగా అయితే రిటైర్మెంట్ తర్వాత కోచింగ్, క్రికెట్ అకాడమీ గురించి ఆలోచిస్తారు ఎవరైనా. కానీ, తన లక్ష్యాల పట్ల స్పష్టతతో ఉన్న మంధాన మాత్రం కెరియర్ గొప్పగా సాగుతున్న దశలోనే అకాడమీ ఆలోచన చేసింది. దుబాయ్‌లో క్రికెట్‌పై ఆసక్తి కలిగిన యువతరానికి ఆమె శిక్షణ ఇవ్వనుంది. దాంతో, మంధాన కొత్త ప్రయాణం అద్భుతంగా కొనసాగాలని కోరుకుంటున్నారు అభిమానులు.

# రెచ్చిపోయిన జింబాబ్వే బౌలర్లు.. స్వల్ప స్కోర్‌కే కుప్పకూలిన బంగ్లాదేశ్

ఐపీఎల్ రసవత్తరంగా సాగుతున్న వేల బంగ్లాదేశ్, జింబాబ్వే మధ్య టెస్ట్ మ్యాచ్ మొదలైంది. రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం జింబాబ్వే జట్టు బంగ్లాదేశ్‌లో పర్యటిస్తుంది. ఇందులో భాగంగా ఇవాళ (ఏప్రిల్ 20) తొలి టెస్ట్ మ్యాచ్ ప్రారంభమైంది. సిల్హెట్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో తొలి రోజు జింబాబ్వే బౌలర్లు రెచ్చిపోయారు. ముజరబానీ, వెల్లింగ్టన్ మసకద్జ తలో 3.. న్యాయుచి, మదెవెరె చెరో 2 వికెట్లు తీయడంతో బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 191 పరుగులకే కుప్పకూలింది.

సొంతగడ్డపై బంగ్లాదేశ్‌కు ఇది నాలుగో అత్యల్ప స్కోర్. బంగ్లా ఇన్నింగ్స్‌లో మొమినుల్ హక్ (56) అర్ధ సెంచరీతో రాణించగా.. కెప్టెన్ నజ్ముల్ హసన్ షాంటో (40), జాకిర్ అలీ (28), మహ్మదుల్ హసన్ రాయ్ (14), షద్మాన్ ఇస్లాం (12), హసన్ మహమూద్ (19) రెండంకెల స్కోర్లు చేశారు. స్టార్ ప్లేయర్ ముష్ఫికర్ రహీం 4, మెహిది హసన్ మిరాజ్ 1, తైజుల్ ఇస్లాం 3, నహిద్ రాణా డకౌటయ్యారు. ఖలీద్ అహ్మద్ 4 పరుగులతో అజేయంగా నిలిచాడు.

అనంతరం బరిలోకి దిగిన జింబాబ్వే తొలి రోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టపోకుండా 67 పరుగులు చేసింది. ఓపెనర్లు బ్రియాన్ బెన్నెట్ 40, బెన్ కర్రన్ 17 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు.

**స్వదేశంలో బంగ్లాదేశ్ అత్యల్ప స్కోర్లు (టెస్ట్‌ల్లో)**
ఢాకా- 107 (2001)
సిల్హెట్- 143 (2018)
సిల్హెట్- 169 (2018)
సిల్హెట్- 191 (2025)
ఢాకా- 211 (2005)




# ఈ యుద్ధంలో గొప్పవారిదే గెలుపు

**కబురు సినిమా ఏప్రిల్ 20:**
తెరపై ప్రత్యేక పాటలతో కుర్రకారుని ఉర్రూతలూగిస్తూనే.. మరోవైపు కొత్తదనం నిండిన కథలతో ప్రేక్షకుల్ని మెప్పిస్తుంటుంది అందాల తార జాక్వెలిన్ ఫెర్నాండెజ్. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న సిరీస్ 'హై జునూన్'. నీల్ నితిన్ ముఖేశ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ మ్యూజికల్ డ్రామాకు అభిషేక్ శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సిరీస్‌ను అధికారికంగా ప్రకటిస్తూ.. విడుదల తేదీని పంచుకుంది సిరీస్ బృందం. "మొండితనం.. ప్యాషన్‌ల మధ్య జరిగే యుద్ధంలో గొప్పవారు మాత్రమే గెలుస్తారు" అని వ్యాఖ్యల్ని జోడించింది. రెండు మ్యూజిక్ క్లబ్‌ల మధ్య పోటీ చుట్టూ ఈ సిరీస్ కథ తిరుగుతుంది. జియో క్రియేటివ్ ల్యాబ్స్ ప్రొడక్షన్ నిర్మించిన ఈ సిరీస్‌లో సిద్ధార్థ్ నిగమ్, సుమేద్ ముద్గల్కర్ తదితరులు నటిస్తున్నారు. మే 16న రానుంది సిరీస్.

# వేటకు సిద్ధమైన డ్రాగన్..

## రామోజీ ఫిలింసిటీలో ఫస్ట్ షెడ్యూలు కంప్లీట్.. మంగళూర్ లో యాక్షన్ సీన్స్

**కబురు సినిమా ఏప్రిల్ 20:**
మ్యాన్ ఆఫ్ మాసెస్.. యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ కు కిక్కిచ్చే వార్త. వార్-2 సినిమాతో బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన ఎన్టీఆర్.. 2025 ఆగస్టు 14న ఆ సినిమాను రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. వార్2 షూటింగ్ పూర్తవ్వడంతో.. తదుపరి మూవీపై దృష్టి పెట్టింది మూవీ టీమ్. ఈ సందర్భంగా ప్రశాంత్ నీల్-ఎన్టీఆర్ కాంబోలో తెరకెక్కనున్న అప్ కమింగ్ మూవీ నుంచి బిగ్ అప్ డేట్ వచ్చింది.ప్రశాంత్ నీలో-ఎన్టీఆర్ కాంబోలో వస్తున్న మూవీకి టెంటేటివ్ గా 'డ్రాగన్' అనే పేరును ఫిక్స్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఎన్టీఆర్ వార్-2 షూటింగ్ లో బిజీగా ఉండటంతో.. రామోజీ ఫిలింసిటీలో ఎన్టీఆర్ లేకుండా ఉండే ఇతర సీన్స్ కొన్ని కంప్లీట్ చేశాడు నీల్. ఇప్పుడు అందుబాటులోకి రావడంతో.. మంగళూర్ లో మరో షెడ్యూల్ కు



సిద్ధం అయ్యింది మూవీ టీమ్.అందుకోసం ఎన్టీఆర్ ఇవాళ (ఏప్రిల్ 20) కర్ణాటకకు బయలుదేరాడు. హైదరాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లో వెళ్తున్న ఫోటోలు బయటకు వచ్చాయి. ప్రొడ్యూసర్స్ నవీన్ ఎర్నేని, రవిశంకర్ లతో కలిసి బెంగళూరు వెళ్లారు. మంగళవారం మంగళూరుని కుంటా ప్రాంతంలో షూట్ మొదలవుతుంది. అక్కడ సీక్వెన్స్ యాక్షన్ సీన్స్ షూట్ చేయనున్నారు.అయితే ఈ సినిమాలో రుక్మిణీ వసంత్ ఫిమేల్ లీడ్ లో నటించనున్నట్లు ర్యూమర్స్ వస్తున్నాయి. అయితే సినిమా కాస్టింగ్ గురించి అఫీషియల్ గా మూవీ టీమ్ కన్ఫామ్ చేయలేదు. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా సినిమాను నిర్మిస్తున్నాయి. రవి బస్రూర్ మ్యూజిక్ కంపోజ్ చేస్తున్న ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేయనున్నారు.




# ప్రియాంక, పృథ్వీరాజ్‌తో పడవలో పోరుకు మహేశ్?

**కబురు సినిమా ఏప్రిల్ 20:**
కథానాయకుడు మహేశ్‌బాబు.. దర్శకుడు రాజమౌళి కలయికలో ఓ బహుభాషా చిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. కె.ఎల్.నారాయణ నిర్మిస్తున్నారు. 'ఎస్ఎస్ఎంబీ29' వర్కింగ్ టైటిల్‌తో ముస్తాబవుతున్న ఈ సినిమా ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. కాగా, ఈ చిత్ర తదుపరి షెడ్యూల్‌లో భాగంగా నీటిలో ఓ భారీ బోట్ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ షెడ్యూల్‌లో మహేశ్, ప్రియాంక, పృథ్వీరాజ్‌తో పాటు దాదాపు 3వేల మంది జూనియర్ ఆర్టిస్ట్‌లు పాల్గొననున్నారని.. దీనికోసం వీళ్లంతా ప్రత్యేకంగా సన్నద్ధం అవనున్నారని తెలుస్తోంది. మే నుంచి జూన్ వరకు ఈ సీక్వెన్స్‌ను చిత్రీకరించనున్నారట. దీనికోసం ప్రస్తుతం హైదరాబాద్‌లో ఓ భారీ సెట్‌ను సిద్ధం చేస్తున్నారని.. ప్రముఖ హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్స్ నేతృత్వంలో ఈ పోరాట ఘట్టాన్ని తెరకెక్కించనున్నారని తెలిసింది. అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందుతున్న ఈ సినిమా ప్రపంచాన్ని చుట్టేసే ఓ సాహసికుడి కథగా ఉండనుంది. ఈ చిత్రానికి కీరవాణి సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. విజయేంద్రప్రసాద్ కథ, దేవా కట్టా సంభాషణలు అందిస్తున్నారు.



# 'ఏమాయ చేసావె'.. యాక్టింగ్ చూస్తే సిగ్గుగా అనిపిస్తుంది: సమంత

**కబురు సినిమా ఏప్రిల్ 20:**
ప్రేక్షకులకు మంచి కంటెంట్ ఉన్న చిత్రాలను అందించాలనే లక్ష్యంతో సినీ నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టారు నటి సమంత. ఆమె నిర్మాతగా వ్యవహరించిన తొలి చిత్రం 'శుభం'. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా శనివారం సాయంత్రం జరిగిన ఓ కార్యక్రమంలో ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమ సినిమాలో ప్రధాన నటీనటులందరూ కొత్తవారే అని చెప్పిన ఆమె.. వారి యాక్టింగ్ తనని ఎంతో కదిలించిందన్నారు. భవిష్యత్తులో వారందరూ ఉన్నత స్థాయికి వెళ్లాలని కోరుకున్నారు."తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ కంటెంట్‌కు పెద్ద పీట వేస్తారు. మంచి కథ ఉన్న చిత్రాలను వారు ఆదరిస్తుంటారు. మనసుని హత్తుకునే కంటెంట్‌తో సిద్ధమైన మా చిత్రాన్నీ వారు ఆదరిస్తారని కోరుకుంటున్నా. నటీ నటులందరూ కొత్తవారే అయినప్పటికీ.. అద్భుతంగా యాక్ట్ చేశారు. వారి నటన నాకెంతో నచ్చింది. నటిగా నా కెరీర్ మొదలుపెట్టినప్పుడు యాక్టింగ్ గురించి పెద్దగా తెలియదు. నేను నటించిన మొదటి రెండు చిత్రాలను ఇప్పుడు చూస్తే చాలా సిగ్గుగా అనిపిస్తుంది. దారుణంగా యాక్ట్ చేశాననే ఫీలింగ్ వస్తుంది. ఇంకా బాగా నటించవచ్చు కదా అనిపిస్తుంది. కానీ వీళ్లు అలా కాదు. తొలి సినిమానే అయినప్పటికీ యాక్టింగ్ బాగా చేశారు" అని సమంత చెప్పారు. నిర్మాతగా మారడంపై మాట్లాడుతూ.. జీవితంలో సవాళ్లను స్వీకరించడం తనకు ఇష్టమని ఆమె అన్నారు. నిర్మాతగా ఇదొక కొత్త ప్రయాణమని తెలిపారు. హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియా కొంతం ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రమే 'శుభం'. ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించారు. సమంత సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై ఇది నిర్మితమైంది. మే 9 ఈ సినిమా విడుదల కానుంది.

# డబ్బు.. స్టార్‌డమ్ కంటే అద్దే ముఖ్యం!

ప్రేక్షకులకు వినోదం పంచడానికి ఎన్నో ప్రయోగాత్మక పాత్రల్లో నటించే ఎందరో అగ్ర హీరోల తెర వెనక విషాదాల గురించి తక్కువ మందికి తెలుసు. ప్రముఖ హిందీ హీరో షారుక్‌ఖాన్ జీవితంలోనూ ఇలాంటి విషాదమే ఉంది. త్వరలో 'కింగ్' సినిమాతో తెరపైకి రాబోతున్న ఆయన.. తన జీవితంలో జరిగిన ఓ సంఘటన గురించి ఓ సందర్భంలో అభిమానులతో పంచుకున్నారు. "నా తల్లిదండ్రుల మరణం నా సోదరిపై తీవ్ర ప్రభావం చూపింది. నాకింకా గుర్తుంది.. ఆ రోజు నా తండ్రి మృతదేహం ముందు నిలబడి ఆమె కనీసం ఏడ్వలేదు. దాదాపు రెండేళ్ల వరకూ ఆమె ఆ పరిస్థితి నుంచి బయటికి రాలేకపోయింది. అందుకే నేను తనలా డిప్రెషన్‌కు గురికాకుండా ఉండటానికి సినిమాల్లో బిజీ అవుతూ ఉంటా. అందుకే జీవితంలో డబ్బు, స్టార్‌డమ్ కంటే ఎలాంటి ఒత్తిడి లేకుండా ఉండడమే ముఖ్యం" అని చెప్పుకొచ్చారు.

# అలాంటి పాత్రలు చేయడం కంటే ఆంటీగా నటించడం ఉత్తమం: నటికి సిమ్రన్ కౌంటర్

**కబురు సినిమా ఏప్రిల్ 20:**
ఏదో అలా వచ్చాం.. ఇలా వెళ్లిపోయామనే సీన్స్ కోసం స్క్రీన్‌పై కనిపించడం కంటే ఆంటీ లేదా అమ్మ పాత్రల్లో నటించడం ఎంతో ఉత్తమమన్నారు నటి సిమ్రన్ ఈ మేరకు తాజాగా ఓ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న ఆమె స్టేజ్‌పై మాట్లాడుతూ తన తోటినటి వ్యాఖ్యలు గుర్తు చేసుకున్నారు. ఇటీవల తాను ఆ నటికి సందేశం పంపానని.. ఆమె అన్న మాటలు తనని ఎంతో బాధించాయని పేర్కొన్నారు. అంతేకాకుండా అవార్డుల కార్యక్రమం వేదికగా ఆ నటి మాటలకు కౌంటర్ ఇచ్చారు.
"కొన్నిరోజుల క్రితం నాకు బాగా తెలిసిన తోటి నటికి సందేశం పంపించాను. ఆమె నటించిన ఓ సినిమాని ఉద్దేశించి అందులో రాసుకొచ్చాను. ఆ సినిమాలో ఆమె పాత్ర చాలా బాగుందని.. ఆ రోల్ చూసి ఆశ్చర్యపోయానని మెసేజ్ పంపా. దానికి ఆమె వెంటనే స్పందించింది. ఆంటీ రోల్స్‌లో నటించడం కంటే ఇది ఎంతో ఉత్తమం అంటూ రిప్లై ఇచ్చింది. నిజం చెప్పాలంటే ఆమె పంపిన మెసేజ్ నన్ను ఒకింత షాక్‌కు గురి చేసింది. ఆమె ఎంతో చులకనగా మాట్లాడినట్లు అనిపించింది. ఈ వేదికగా ఆమెకు నేను చెప్పేది ఒక్కటే. పనికిమాలిన డబ్బా రోల్స్‌లో నటించడం కంటే ఆంటీ లేదా అమ్మ పాత్రలు పోషించడం ఎంతో ఉత్తమం. ఏ వర్క్ చేసినా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి. మనపై మనం నమ్మకం ఉంచినప్పుడే వర్క్ కూడా అనుకున్న విధంగా పూర్తి చేయగలుగుతాం. దేనిని చులకనగా చూడకూడదు" అని ఆమె హితవు పలికారు.దక్షిణాది సినీ ప్రియులకు సిమ్రన్ సుపరిచితురాలు. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడలో ఆమె ఎన్నో చిత్రాల్లో యాక్ట్ చేశారు. చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేశ్, నాగార్జున, విజయ్, సూర్య, అజిత్ వంటి స్టార్ హీరోలతో ఆమె వర్క్ చేశారు. ప్రస్తుతం ఆమె సినిమాలతోపాటు వెబ్ సిరీస్‌ల్లోనూ యాక్ట్ చేస్తున్నారు. 'సిటడెల్ హనీ బన్నీ'లో కీలక పాత్ర పోషించారు. ఇటీవల విడుదలైన 'గుడ్ బ్యాడ్ అగ్లీ'లో సిమ్రన్ అతిథి పాత్రలో కనిపించి ప్రేక్షకులను అలరించారు.



Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com